THE ANDHRA PATRIKA-MADRAS.

అమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి
అలెగాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : మూరంపూడి సీతారాం
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

LIBRARY MADRAS

ఆంధ్రపత్రిక

318265

సిద్ధముగానున్నవి! సిద్ధముగానున్నవి!
టామ్ సాయర్
(మార్క్ ట్వేన్) వెల 2-0-0
అనువాదం : నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 104 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO. సోమవారం 14-7-1952 వెల 1 అణా. హోల్సేల్ 0-1-2.

ఇటీవలి దాడిలో 2 వేలమంది హతులైనట్లు ఉత్తరకొరియా ఆరోపణ

సమితి విమానాల అగ్నివర్ష ఫలితం: ప్యాంగ్యాంగ్ రేడియో ప్రకటన

ఆసియా శాంతిని భంగపరుస్తున్నందుకు బాధ్యత పూర్తిగా అమెరికాదేనని చైనా ప్రధాని హెచ్చరిక

టోకియో, జూలై 13. "ఉత్తరకొరియా రాజధాని ప్యాంగ్యాంగ్‌పై అమెరికన్లు చేసిన విమానదాడిలో 2,000 మంది మరణించారు 4,000 మంది గాయపడ్డారు 250 మంది కనబడడం లేదు," అని ప్యాంగ్యాంగ్ రేడియో ప్రకటన తెలుపుతున్నది కమ్యూనిస్టు యుద్ధఖైదీల శిబిరమునందలి ఐక్యరాజ్యసమితి సైనికులు చాలామంది గాయపడ్డారని, వారి సంఖ్య తెలియదని రేడియో ప్రకటించింది

- సమితి విమానాలు గత శుక్రవారం శాడు యాలూనదిని దాటి మంచూరియాలోని రెండు పట్టణాలమీద దాడి చేసినట్లున్నూ, ఈ దాడుల ఫలితంగా ఇద్దరు మరణించి, 47 గురు గాయపడ్డట్లున్నూ పెకింగు రేడియో ఆరోపిస్తున్నది

పాన్‌మున్‌జాన్‌లో నేడు జరిగిన 20 నిమిషాల సమావేశంలో కమ్యూనిస్టు ప్రతినిధులు ప్యాంగ్యాంగ్ మీద జరిగిన విమానదాడుల ఫలితంగా సమితి యుద్ధఖైదీలు కొంతమంది చనిపోయినట్లు, 72 మంది గాయపడ్డట్లు ఆక్షేపణలు చేశారు.

చైనా ప్రధాని ఖండన

మంచూరియామీద జరిగినవని చెప్పబడుతున్న దాడులను ఖండిస్తూ చైనా ప్రధాని చౌఎన్‌లై, అమెరికా ఇట్టి దురంతక కార్యాలవల్ల కల్గే ఫలితాలకు బాధ్యతని వహించవలసివుంటుందని చెప్పినట్లు పెకింగు రేడియో మరొక ప్రకటన చేసింది

. ప్యాంగ్యాంగ్ మీద జరిగినదాడుల వల్ల విశేషంగా జనసమ్మర్దం కల్గినట్లు ఉత్తర కొరియా రేడియో ప్రకటించింది

యుద్ధం మొదలు అయినదగ్గరనుంచి సమితి 719 విమానాలను నష్టపోయినట్లున్నూ, కమ్యూనిస్టులు 924 విమానాలు పోగొట్టుకున్నట్లున్నూ, దూరప్రాచ్య విమానాశ్రయ వర్గంవారు ప్రకటించారు సమితి పోగొట్టుకున్న విమానాలలో 171 యుద్ధంలో పోయినాయి 548 విమానాలు పడగొట్టబడినాయి.

జపాన్‌లోని సైనిక స్థావరాలు

బ్రిటిష్‌వైఖరిపట్ల టోకియో వర్గాల అసంతృప్తి

టోకియో, జూలై 12 జపానులో అమెరికన్ బలాలు కాక, ఇతర దేశాల బలాలను గూర్చిన సమాలోచనలు దేశంలో రాజకీయ పరిస్థితులవల్ల ప్రతిష్టంభనకు గురి అవుతున్నట్లు భావించ బడుతున్నది. ఈ వారం రోజులనుంచి ఈ విషయాన్ని గూర్చి సమాలోచనలు జరుపుతున్నాయి గాని, ఫలితం ఏమీ కన్పించడంలేదు.

జపానులో సైనిక స్థావరాలమీద తమకుగూడా పెత్తనం ఉండాలని బ్రిటిష్‌వారు వాదిస్తున్నారు అట్టి అధికారాన్ని గుర్తించడం అంటే, తమ ప్రభుత్వానికి తగ్గించుకున్నట్లే అవుతుందని జపానువారు, అట్టి అధికారాన్ని గుర్తించడానికి అంగీకరించడంలేదు:

అంతేగాక బ్రిటిష్‌వాళ్లు, ఈ స్థావరాలకు పరిహారం ఇవ్వవలసిందని ఇంకో కోరికగూడా కోరుతున్నారు జపానుసమితికి అయితే తగిన పరిహారం ఇవ్వడానికి అంగీకరిస్తున్నది కాని, ప్రస్తుతం అట్టి సూచనను గూడా ఆమోదించడానికి జపానువారు సిద్ధపడటంలేదు. ఈ సిద్ధపడక పోవడానికి రాజకీయాలే కారణం అని అంతా అంటున్నారు పోతే, జపానుకు స్వాతంత్ర్యం లభించి రెండు మూడు నెలలు కావచ్చినా, ఐరోపా పశ్చిమ రాజ్యాలమధ్య కొనసాగుతున్న తగాదాలలో ప్రమేయం చేసిన్నట్లే మీ జపానులో కన్పించడంలేదు

టోకియో, జూలై 12 వర్తకం టారిఫ్ లు ఒప్పందంలో జపానుగూడా వచ్చేవారంలో చేరగలదని టోకియో రేడియో నేడు ప్రకటించింది

కాశింరజ్వీ కేసు విచారణ ఖర్చులు

అడ్వకేట్ జనరల్‌కు రూ. 1,38,050/-లు

హైదరాబాదు, జూలై 12 కాశింరజ్వీ కేసుల విచారణసందర్భంలో అడ్వకేటుజనరల్‌కు రు 1,38 050 ల ఫీజు చెల్లించినట్లు న్యాయమంత్రి జగన్నాథరావు బిందారీకి నేడు అసెంబ్లీలో నారాయణరావు (కాం) గారి ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం అడ్వకేట్ జనరల్ రు స్పెషల్ ప్లీడర్లు ఎ యార్, ఎతిరాజులతో కలిసి వాదించినప్పుడు రోజుకు రూ. 250/- ఒంటరిగా వాదించినప్పుడు రోజుకు రు500/- ల ప్రత్యేక ఫీజు ఇచ్చారు. లాగడ అడ్వకేట్ జనరల్‌గా వుండిన శ్రీ అండేకు 1949 ఆగస్టునుంచి '50 జనవరివరకూ రూ 20 500/- ప్రస్తుత అడ్వకేట్ జనరల్ ఏ రామారావు అయ్యరుకు 1950 ఫిబ్రవరినుంచి '52 ఫిబ్రవరి వరకూ రూ. 1,17,550/-లు ఇచ్చారు. అని మంత్రిగారు తెలిపారు స్వ వి

పార్లమెంటు-కాంగ్రెస్ సభ్యుల బాధ్యత: ఏ. ఐ. సి. సి. ఆదేశం

న్యూఢిల్లీ, జూలై 12: "పార్లమెంటు ప్రతి కాంగ్రెస్ పక్షమూ 5 వేల మంది ప్రాథమిక సభ్యులను, ప్రతి కాంగ్రెస్ రాష్ట్రీయ శాసన సభ్యుడూ ఒక వేయిమంది ప్రాథమిక సభ్యులను చేర్చాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అభిప్రాయపడుతున్నది" అని ఏ ఐ సి సి కార్యాలయం జారీచేసిన ఒక లేఖలో కాంగ్రెస్ కార్యదర్శి శ్రీయు ఎస్. మల్లయ్యగారు చెప్పుతున్నారు

"కాంగ్రెస్ సభ్యులను అత్యధిక సంఖ్యాకంగా చేర్చగలిగినవారు ప్రజలలో మంచి పలుకుబడి కలిగివున్నారని తమవిధేయక వర్గాలలో అత్యంత సన్నిహితసంబంధం కలిగివున్నారని స్పష్టమవుతుంది కాంగ్రెస్‌లో సభ్యులను చేర్చే కర్తవ్యాన్ని శ్రద్ధగా చేపట్టాల్సిందని తమప్రాంతాలనుండి కాబోయే అభ్యర్థులకు ఎన్నికలయిన కాంగ్రెసుసభ్యులను ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు కోరాలి" లేఖలో శ్రీ మల్లయ్యగారు కోరుతున్నారు

కరాచీ-కాబూల్ వైషమ్యం

పాకిస్థాన్ తన రాయబారి నియామకాన్ని రద్దు చేసినట్లు డాన్ సూచన

కరాచీ, జూలై 12 "అఫ్‌గనిస్థానులో పాక్ రాయబారిగా నియమించబడిన ఏ. ఎస్. బి షా అఫ్‌గనిస్థాను వెళ్లాడు. ఈ నియామకాన్ని రద్దు చేసేవిషయం ప్రభుత్వ ఆలోచనలో వున్నది," అని కరాచీ దినపత్రిక 'డాన్' ప్రకటించింది

ఈజిప్టు ఆక్రమణకు బ్రిటిష్ పన్నాగం

గత జనవరినాటి ఉదంతం: కైరో పత్రిక ప్రకటన

కైరో, జూలై 12. క్రిందటి జనవరి 26 వ తేదీన కైరోలో అల్లరులు జరిగినమీదట, ఈ ఖర్చులోని బ్రిటిష్ సర్వీసువారి జనరల్ సర్ జార్జి ఎర్‌స్కిన్ అలెగ్జాండ్రియా కైరో నగరాలను ఎనుప ఈజిప్టును భూ విమాన వాకాదళాల సహాయంతో ఒక్కుమ్మడిగా ఆక్రమించుకోవడానికి ఒక రహస్య పథకం తయారుచేశాడనీ, కాని పై అధికారులు ఆఖరి క్షణాన్ని ఆ పథకాన్ని తిరస్కరించటంవల్ల ఈజిప్టుకు కొద్దిలో ఆ ప్రమాదం తప్పిపోయిందనీ, "అక్బర్ ఎల్ యోమ్" పత్రికా సంపాదకుడు ఈ మధ్య చెల్లడి చేశాడు. సిఫ్రేస్‌లో పనిచేస్తున్న ఒక ఉన్నత బ్రిటిష్ మిలిటరీ అధికారివల్ల ఈ సమాచారం తనకు తెలియవచ్చినట్లుగా ఆయన పేర్కొన్నాడు.

జనరల్ ఎర్‌స్కిన్ తన ఈ పథకాన్ని ముందు బ్రిటిష్ యుద్ధకార్యాలయానికి పంపాడట అప్పుడు వారు ఈ విషయమై కైరోలోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవెన్సన్‌తో సంప్రతించ వలసిందిగా ఆయనకు ఆదేశించారట కాని సర్ రాల్ఫ్ స్టీవెన్సను ఈ జిప్టులోని అమెరికన్ రాయబారి జెఫర్సన్ కాఫెర్ ఈ ఇద్దరుకూడా ఆ పథకాన్ని తీవ్రంగా విమర్శించి ఇలాంటి పిచ్చి పిచ్చి ఆలోచనలు పెట్టుకోవద్దని ఆయనకు సలహా ఇచ్చారట అక్బ ఎల్ యోమ్ ప్రకటించిన ఈ వార్తను గురించి బ్రిటిష్ మిలిటరీ అధికారులు వ్యాఖ్యానం చేయడానికి నిరాకరించారు.

పార్టీల నాయకులతో మంత్రివర్గ చర్చలు

కైరో, జూలై 12 ఈజిప్టులోని వివిధ రాజకీయపక్షాలను కూడ గట్టుకొని వచ్చేందుకు, నూతన మంత్రివర్గం ఈ వేళ ఆయాపార్టీల నాయకులతో రాజీసంప్రతింపులు ప్రారంభించింది

దేశంలోవిగ్రహించిన ఆర్థికవిషమావస్థను గురించి మంత్రివర్గం రేపటి సమావేశంలో చర్చిస్తుంది ఈజిప్టన్ ప్రభుత్వం తయారుచేసిన కొత్త బడ్జెటులో 5 కోట్ల పౌండ్ల లోటు కనిపిస్తున్నది ఇంతేగాక రావడానికి ముఖ్యకారణం ఏమిటంటే ఈ సంవత్సరం సూయెజ్ కాల్వ ప్రాంతంలో జరిగిన అల్లరులమూలంగా విదేశాలకు పత్తి ఎగుమతి తగ్గిపోయింది భూమిశిస్తుల వల్ల కూడా ఆదాయం అనుకున్నంతగా రాలేదు ఈ లోటును భర్తీ చేయడానికి ఈజిప్టన్ ప్రభుత్వం కొత్తపన్నులేవీ విధించదలచుకోలేదు పరిపాలనావ్యయాన్ని మాత్రం వీలైనంత తగ్గించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఉభయదేశాల మధ్య సంబంధాలు ఇటీవల అధ్వాన్న మవడంవల్లను, విద్యాలయందలి ఆఫ్‌గన్ రాయబారులు పాకిస్థాన్ విషయమై దుష్ప్రచారం చేస్తూవుండడంవల్లను, ఇటీవల జరిగిన ముస్లిమ్ దేశాల ప్రధానుల పథకంలో ఆఫ్‌గనిస్థాన్ పాల్గొనకపోవడంవల్లను ఈ దర్యగైరాంటున్నట్లు విశ్వసింపబడుతున్నది మొదట ఆఫ్‌గనిస్థాన్ పాకిస్థానులకు రాయబార సంబంధాలు వుండినవి. కాని రెండేండ్ల క్రిందట ఉభయదేశాలు తమ రాయబారులను పిలిపించుకొన్నవి. అప్పటినుండి తక్కువ స్థాయిగల ప్రతినిధులు వున్నారు. ఇటీవల పాకిస్థాను మాను ఆఫ్‌గనిస్థాన్‌లో తమ రాయబారిగా పేర్కొన్నది. ఆతడు ఆఫ్‌గనిస్థాను వెళ్లలేదు పాకిస్థానునందలి తన రాయబారిని ఆఫ్‌గనుస్థాను అసలు పేర్కొనలేదు

ఫాక్-నేపాలు రాయబార సంబంధాలు

కరాచీ, జూలై 12: త్వరలో పాకిస్థాను నేపాలుతో రాయబార సంబంధాలు యేర్పరుచుకొంటుంది పాకిస్థాను ఖట్మండూకు ఒక కౌన్సల్-జనరలను పంపుతుందని అతడు అక్కడ ఒక కార్యాలయాన్ని తెరుస్తాడని కరాచీ సాయంత్రం పత్రిక 'పకిస్' ప్రకటించింది.

కరెన్సీ నోట్లు భస్మం

విజయవాడలో చరఖా జయంతి ఉత్సవంలో ప్రదర్శనం: నూలుచిలపల చలామణికి ఉద్బోధ

('ఆంధ్రపత్రిక విలేఖరి')

విజయవాడ, జూలై 13: కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ వారి యాజమాన్యమున జరిగిన 83 వ చరఖాజయంత్యుత్సవం నిన్న బహిరంగ సభలో రెండు రూపాయి నోట్లను తెనుల పెట్టబంతో ప్రారంభమైంది

"విలువ తక్కువ కాగితపు కరెన్సీ అహింసకు అటంబాబు లాంటి వాని కన్న ప్రధాన శత్రువు 1914లో బంగారం విల్వ వెనకాల వుండి 14 కోట్ల కరెన్సీ నోట్లు చలామణిలో వుండేవి ఇప్పుడది బంగారం గ్యారంటీ తీసుకుండా 1200 కోట్లు కాగితపునోట్లు చలామణీలోకి వచ్చాయి. స్వాతంత్ర్యం రావటంతో ఇది దేశ పరిపాలకులైన 18 కోట్ల ఓటర్లకు బరువైన పోయింది విలువ లేని కాగితపు కరెన్సీ స్థానేవకు కునూలును చలామణిలోకి తీసుకొని వచ్చినగాని ఈ సమస్య పరిష్కారం కాదని" చరఖాజయంత్యుత్సవమును ఉపక్రమిస్తూ కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ ఆఫీసు కార్యదర్శి శ్రీ ఉప్పలూరి వెంకటకృష్ణయ్యగారు అన్నారు.

"ప్రతి ఒక్కరి వంతుకు వచ్చే రు 66 కరెన్సీ నోట్లను చలామణి నుండి ఉపసంహరించ వలసిందని 18 కోట్ల ఓటర్లకు శ్రీ కృష్ణయ్య విజ్ఞప్తిచేసి తన తాలూకుభాగంగా రెండు రూపాయి నోట్లను తెనులపెట్టారు.

చరఖాజయంతి 83 రోజులు జరుగుతుంది. విద్యార్థులకు పడుకుట, కెయుటలోనూ ఇతర కుటీర పరిశ్రమలలోను శిక్షణ నూత్రియజ్ఞము కార్యక్రమంలో వున్నాయి.

శ్రీ వెంకటకృష్ణయ్యగారి సంస్థాపనలో నిన్నటి మండి నూలు కరెన్సీ అమల్లోకి తీసుకొని రాబడింది. స్వ వి.

లండన్‌లోని రష్యన్ కార్యాలయోద్యోగి

లండన్, జూలై 12 ఒక వారం రోజుల లోపున సోవియట్ రాయబారి కార్యాలయంలో రెండవ కార్యదర్శిగా వుంటున్న పావెల్ కుజ్నెట్సవ్‌ను బ్రిటన్‌నుంచి రష్యాకు తీసుకోవాలనిందని బ్రిటన్ రష్యాను కోరింది

బ్రిటిషు విదేశాంగశాఖ వైర్‌లెస్ ఆపరేటర్ విలియం మార్టల్ విచారణ సందర్భంలో ఈ కుజ్నెట్సవ్ ప్రసక్తివచ్చింది విలియం మార్టల్ ఈకుజ్నెట్సవ్‌కు రహస్య సమావేశాన్ని చెరవేసినందుకుగా నూరు సంవత్సరాలు ఖైదుకు శిక్షింపబడ్డాడు. బ్రిటిషుప్రభుత్వం ఈ కుజ్నెట్సవ్‌ను కోరించినందుకు రష్యా అధిక్షేపణ తెల్పింది ఆ అధిక్షేపణకు బ్రిటన్ ఈ ప్రత్యుత్తరాన్ని పంపించింది

'రాజాజీ ముఖ్యమంత్రి కావడం అదృష్టం'

రక్షణమంత్రి ఎన్. జి. అయ్యంగార్ అభినందన

కోయంబత్తూరు, జూలై 12: భారత ప్రభుత్వరక్షణ శాఖామంత్రి శ్రీ ఎన్. గోపాలస్వామి అయ్యంగారు ఈ వేళ ఇక్కడ కోయంబత్తూరు పట్టణ కాంగ్రెసు కమిటీవారు సమర్పించిన పద్మావతి పత్రానికి సమాధానం ఇస్తూ, తాము నిర్వహించవలసి వున్న మహా కార్యభారంలో ప్రజలు తమకు హృదయపూర్వకంగా తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.

మద్రాసు రాష్ట్రానికి రాజాజీ ప్రధానమంత్రి అయినందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ, ఆయన అంతటివాడు మద్రాసురాష్ట్రానికి ప్రధాన మంత్రి కావటం నిజంగా ఈ రాష్ట్ర ప్రజల అదృష్టమనీ, ప్రజలంతా ఆయనకు అండదండాలుగా నిలవాలనీ గోపాలస్వామి అయ్యంగారు ఉద్బోధించారు.

బొంబైలో ఖైదీలకు సదుపాయాలు

బొంబై, జూలై 11: ఖైదీల పాగ తాలూడినే విషయాన్ని బొంబాయి ప్రభుత్వంవారు రద్దు చేశారు. నూతన పెరసాలావస్థకరణల వనుసరించి ఖైదీలు యదేచ్ఛగా సిగరెట్లు, బీడీలు కొనుక్కొని తాగవచ్చు శ్రీ ఖైదీల ప్రభుత్వ ఖర్చుతో గాజులు కొనుక్కొని వేసుకోవచ్చు ఇదివరకు శ్రీ ఖైదీ చెరసాలలో తమ చేతులకున్న గాజులు గూడా దరిండ వీలు లేకుండా వుండెను.

'పురపాలకసంఘ సభ్యులు అధికారులు మనుకోరాదు'

హైద్రాబాదుస్థానికస్వపరిపాలనమంత్రిప్రసంగం

(స్వకీయ విలేఖరి)

వరంగల్లు, జూలై 13 పురపాలక సంఘసభ్యులు ఎప్పుడూ తమ విధేయజనవర్గాలకోరికలు నెల్లించాలి. తాము అధికారులమని భావించకూడదు. పురపాలకసంఘాలకు సంక్రమించిన చట్ట విబంధనలు బాగా అవగాహన చేసుకొని, ప్రజలకు సేవచేయాలి అని హైద్రాబాదు ప్రభుత్వస్థానిక స్వపరిపాలన మంత్రి అన్నారావు నిన్న నిర్మల్ తెలంగాణా పురపాలక సంఘాలలోని కాంగ్రెసు సభ్యుల మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు స్వామి రామానందతీర్థా, మంత్రి అన్నారావు, గోపాలరావు, ఎల్లోటేటు, హైదరాబాదు డిప్యూటీ మేయరు అహమ్మదాలీఖాన్, ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి బకర్ అలీ మీర్జా కాకులో హైదరాబాదునుంచి వచ్చారు. ఆహ్వానసంఘం తరపున రాజేశ్వరరావు, హయగ్రీవాచారి, చెరుకు కొంతయ్య, మగునూదనరావు, ప్రభృతులు వారికి స్వాగతమిచ్చారు.

8 జిల్లాలలోని పురపాలక సంఘాలలోని కాంగ్రెస్ సభ్యులంతా హాజరైనారు.

ఎం. ఎస్. రాజలింగం, పి. పుల్లారెడ్డి, జమలాపురం కేశవరెడ్డి, గట్టా కేశవరావు, బత్తెం కేశవరెడ్డి ప్రభృతులున్నూ మరి 500 మంది నగర ప్రముఖులున్నూ ప్రత్యేకాహ్వానంపై హాజరైనారు

మంత్రిగారు ప్రారంభోపన్యాసంలో ఇంకా ఇల్లా అన్నారు. మహాత్మాగాంధీ ఎప్పుడూ అధికార వికేంద్రీకరణ కోరారు. మన రాజ్యాంగం అందుకు అనుగుణంగా పంచాయతీ సమష్టి ప్రయోజన రాజ్యం లక్ష్యంగా తయారైంది. అందరం ఆలక్ష్యం కోసం కృషి చేయాలి.

తర్వాత స్వామీజీ ప్రసంగిస్తూ పురపాలక సంఘ సభ్యులు ప్రత్యేక పార్టీల ప్రయోజనాలు తీర్చుకో ప్రయత్నించరాదన్నారు. అది ఆశ్రిత పక్షపాతంకిందికి వస్తుంది పట్టణాల అభివృద్ధిలో వారు ప్రజాభిప్రాయాన్ని పాటించాలి. క్రమశిక్షణ చాలా అవసరం. మీనాయకుని పలహారాలు తు. చా. తప్పకుండా పాటించాలి. నాయకుని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలి రాజకీయ పక్షాల తరపున ఎన్నిక అవుతారు కాబట్టి ఆపార్టీల ఆదేశాలను అనుసరించాలి. లేకపోతే ప్రజలు వారిని పదభ్రష్టుల్ని చేస్తారు ప్రతి సభ్యుడూకూడా తాను అవినీతికి అతీతుడా కాదా యోచించుకోవాలి అప్పుడే కాంగ్రెస్ బాగుపడుతుంది

బాగ్దాద్ జూలై 12: దేశంలో రాబోతున్న ఎన్నికల అవసరాన్ని పురస్కరించుకొని ఇరాక్‌లో నేడు ఏపార్టీలోగాని సంబంధంలేని ప్రభుత్వం ఏర్పాటుచేయబడింది నేడు ఈ వాన్ పార్టీ ప్రభుత్వం ముస్తాఫా అల్ ఉమారి ప్రధానిగా ప్రమాణాన్ని స్వీకరించింది. నూరీ అస్ సయీద్ మంత్రివర్గం వారఇనాటే వారి రాజీనామా ఇచ్చింది.

ఫ్రెంచి ఇండియాలో సత్యాగ్రహోద్యమం

ఫ్రాన్సుకు కాలైకాల్ యువజన సమితి అంత్యసందేశం

కడ్డలూరు, జూలై 13: దక్షిణభారత దేశంలోని ఫ్రెంచి భూభాగాలనుంచి జూలై 31 లోపుగా ఖాళీచేసిపోతామనే సూచనలను చూపకపోయినట్లయితే, అహింసాయుతమైన సత్యాగ్రహోద్యమాన్ని తాము ప్రారంభించదలచినట్లు కాలైకాల్ యువజనసమితి వారు ఫ్రెంచి వలస శాఖామంత్రికి ఒక అంత్యసందేశాన్ని అందజేశారు

అమెరికా సరిహద్దుల రక్షణ

వాషింగ్టన్, జూలై 12 అమెరికా సరిహద్దులను శత్రు విమానాలు ఉల్లంఘించిరాకుండా మాసేందుకు 1,50,000 మంది స్వచ్ఛందసేవకులు సమాయత్తపరచబడి వున్నట్లు విమానరక్షణశాఖ అధికారులు వెల్లడిచేశారు సోమవారం నుంచి వీరు అంచెలు అంచెలుగా సరిహద్దులవద్ద రోజు అంతా కాపలా కాస్తారు వీరుకాక ఇట్టి పనిని నిర్వహించడానికి ఇంకా అదనంగా 8 లక్షల 50 వేల మంది స్వచ్ఛంద సేవకులు కావలసి వున్నారని అధికారులు సూచించారు. ఈ విషయాన్ని గూర్చి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రూమన్ ఈ స్వచ్ఛంద సేవకులలో చేరిన ప్రతి ఒక్కడూ కూడా దేశరక్షణ కార్యకలాపాలకేకాక తృతీయ ప్రపంచ యుద్ధ నివారణకు కూడా తోడ్పడినవారవుతారని అన్నారు. అమెరికా, అమెరికా మిత్రరాజ్యాలు అన్నీ గూడా మళ్లా యింకో యుద్ధం రాకుండా చూడాలని ప్రయత్నిస్తున్నాయి.

దురాక్రమణదారులు మనమీద దాడిని ప్రారంభించనంతవరకు యీ కృషి ఇట్లాగ కొనసాగుతూవుంటుంది. వర్తమాన ప్రపంచంలో దూరవేధి బాంబర్లు, అణ్వస్త్రాలు ఉత్పత్తి అవుతున్నవి అందువల్ల మనం అప్రమత్తులం అయివుండడమేకాక ఆత్మరక్షణ సన్నాహంలో కూడా నిమగ్నులమై వుండవలసిన అవసరం వుంది. శత్రు విమాన చోదకుల దిశాన్ని నిర్ణయించడం ఈ కృషిలో ఒక ముఖ్యాంశం"

మైసూరులో రేషన్ దుకాణాలు మార్పు

మైసూరు, జూలై 12 "మైసూరునగరం లోవున్న కిరసనాయిలన్నీ సరసధరల దుకాణాలుగా మార్చివేయబడతాయి. కొంత కొరత మంచి వర్తకులు లైసెన్సులు ఇచ్చి, విడిగా వారి చేతనుండ ఆహార ధాన్యాలనుఅమ్మంచే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది, అని మైసూరు ముఖ్యమంత్రి హనుమంతయ్యగారు ఈ వేళ ఇక్కడఅన్నారు.

ఉత్తరకొరియా పైదాడులు ప్రజలకుముందు హెచ్చరిక

సమితి వైమానికశాఖ ప్రకటన

టోక్యో, జూలై 12 ఉత్తర కొరియామీద విమానాలు దాడి చేసినప్పుడల్లా సామాన్య ప్రజానీకానికి, ఈ దాడి జరుగుతున్నట్లు హెచ్చరికలు చేయగలమని సమితి విమాన బలాధికారపక్షంవారు నేడు ప్రకటించారు. ప్యాంగ్యాంగ్ పరిసరాల్లో కమ్యూనిస్టుల స్థావరాలమీద దాడులు జరిగిన సందర్భంగా ఈ ప్రకటన వెలువడింది

అమెరికా సైనిక బలాధికార అధిపతి జనరల్ లాటన్ కాలిన్స్ వాషింగ్టన్‌నుంచి నేడిచ్చటకు వచ్చారు. జనరల్ క్లార్క్ వద్ద కొరియాయుద్ధంలో పాల్గొంటున్న సమితి రాజ్యాల తాలూకు లెయిజన్ ఉద్యోగులను ఏర్పాటు చేయడాన్ని గూర్చి సమాలోచనలు జరపడానికి ఈయన వచ్చిటకు వచ్చారు.

సమావేశంలో ఈ ఇద్దరు సేనానులు ఉత్తరకొరియామీద విమానదాడులను తీవ్రతరం చేయడాన్ని గూర్చి గూడా సమాలోచనలు జరపగలరని భావించబడుతున్నది.

దూరప్రాచ్య విమానబలాధికార వర్గంవారు తాము ఉత్తరకొరియాలో పడి వేస్తున్న విమానదాడి హెచ్చరికల పాఠాన్ని విడుదలచేశారు ప్రజలను పరంరక్షించడమే సమితి ఆశయం అయితే సైనిక స్థావరాలవద్దవుంటే ఈ పనిని నిర్వహించడం కష్టమౌతుంది అస్థావరాలను నాశనం చేయవలసి వుంది అని ఈ కరపత్రాలలో ఉటంకించబడి వుంది.

గతరాత్రి సమితి విమానాలు దాదాపు ఒక 65 దాకా వల్లి ప్యాంగ్యాంగ్ ప్రాంతం కమ్యూనిస్టు స్థావరాలమీద దాడిచేసివచ్చాయి ఈదాడిలో దాదాపు 540 టన్నుల బాంబులు పడలబడినట్లు అంచించ బడుతున్నది ఈ ప్యాంగ్యాంగు మీద నేగాక హాంహింగు, క్యోమాగా, సేనిచ్యాన్ మొదలైన ప్రాంతాలమీద గూడా ఈదాడులు జరిగాయి.

పాన్‌మున్‌జాన్‌లో సమితి ప్రతినిధులు, కమ్యూనిస్టు ప్రతినిధులు మరోమారు సమావేశం అవుతారు.

సైనిక పదవికి ఐసెన్ హోవర్ రాజీనామా

షికాగో, జూలై 12· అధ్యక్షుస్థానానికి రిపబ్లికన్ పార్టీతన్ను నిలబెట్ట అంగీకరించేయెడల సేవనుండి రాజీనామా యిస్తానని చేసిన వాగ్దానము ననుసరించి జనరల్ ఐసెన్‌హోవర్ నేడు సైన్యమునుండి రాజీనామా యిచ్చారు.

విదేశీ ద్రవ్య మారకానికి విరివిగా సౌకర్యాలు

ప్రపంచ ద్రవ్యనిధి కార్యవర్గ ప్రకటన

వాషింగ్టన్, జులై 12· స్వదేశీ ద్రవ్యాన్ని విదేశీ ద్రవ్యంలోకి మార్చుకోవడానికి విరివిగా అవకాశాలు కల్పించి ప్రపంచ వాణిజ్యాభివృద్ధికి దోహదం చేసే ప్రతిదేశానికీ అంతర్జాతీయ ద్రవ్యనిధి అవసరమైనంత మేరకు ధనసహాయం చేయగలదని ఆసంస్థ కార్యవర్గం ఈవేళ సూచించింది

అంతర్జాతీయ ద్రవ్యమారకపు నిబంధనలనుగూర్చి కార్యవర్గం ఈవేళ తృతీయ వార్షిక నివేదికను సమర్పిస్తూ, ఈ నిబంధనలు క్రిందటి సంవత్సరం కొంతవరకు సడలించబడినప్పటికీ, 1951 వ సంవత్సరాంతంలోను 19 2 వ సంవత్సరారంభంలోను అని తిరిగి అనేక దేశాలలో పునరుద్ధరించబడినట్లు కార్యవర్గం ఎల్లడిచేసింది. అంతర్జాతీయ ద్రవ్యనిధిలో సభ్యత్వం వహిస్తూవున్న దేశాలతో ఈ ద్రవ్యమారకపు నిబంధనలు సడలింపుపనియమై క్రిందటి మార్చిలో తాము ప్రారంభించిన రాయబారాలు త్వరలో ఫలభూతిని కాగలవని ఆశాభావాన్ని కార్యవర్గం వ్యక్తం చేసింది.

రిపబ్లికన్ పార్టీని కట్టుదిట్టం చేయడానికి ఐసెన్ హోవర్ కృషి

అమెరికాలో ఎన్నికల సన్నాహాలు

షికాగో, జూలై 12. రిపబ్లికన్‌పార్టీ తరపున అధ్యక్ష స్థానానికి పోటీ చేయవలసిన అభ్యర్థిగా ఎన్నిక అయిన వెంటనే ఆపార్టీని నవంబరు ఎన్నికల్లో గెలిపించే సన్నాహాలు చేయడానికి ఐసెన్‌హోవర్ పూనుకున్నారు ఎన్నికలలోపుగా పార్టీలో కలతలను తొలగించి, పార్టీని సౌష్టవం చేయాలన్న ఉద్దేశంతో ఆయన కాంగ్రెసులో రిపబ్లికన్‌పార్టీ ప్రతినిధులుగా వున్నవారి నందరిని తిన్ను కలుసుకోవలసిందని వర్తమానాలు పెట్టారు

అయితే అధ్యక్షుని ఎన్నికలకు ప్రచారం సెప్టెంబరులోగాని ముదలు పెట్టేందుకువీలు లేదు. అందాకా ఆయన ఎక్కడో అక్కడ విశ్రాంతిని తీసుకుంటూ, దేశాన్ని గూర్చిన అన్ని సమస్యలను గూర్చిన్నీ తెలుసుకుంటూ వుంటారు.

రిపబ్లికన్‌పార్టీ ఎన్నికల ప్రణాళిక

నీతి, నియమము, న్యాయం, స్వార్థరాహిత్యం ఈ ఆశయాలకోసం రిపబ్లికన్‌పార్టీ ఎన్నికల్లో పోరాడుతుందని వారి ఎన్నికల ప్రణాళికలో వ్యక్తం చేయబడింది. డెమొక్రాటిక్ పార్టీ ప్రభుత్వాన్ని గూర్చి తీవ్ర విమర్శ గూడా కొంత ఇందులో వుంది. విదేశాంగ వ్యవహారాలతో సమితిని బలపరచడం, దూరప్రాచ్యాన్ని విస్మరించకపోవడం, పశ్చిమ రాజ్యాలతో సహవాసం, సమష్టి భద్రతా విధానం, శాంతి సాధనకు అంకితం చేసుకొని దాన్ని సాధించడం అంశాలుగా వివరింపబడినాయి దేశరక్షణవిషయంలో గురాక్రమణను ఎదుర్కొనడానికి, దాన్ని ఓడించడానికి తగిన స్తోమత్తు సంపాదించవలసి వున్నదని ఈ ప్రణాళిక పేర్కొంటున్నది పన్నుల విధానం, ద్రవ్యనిధానం విషయాలలో ద్రవ్యోల్బణం తగ్గించడం, దుబారా పరిహరించడం, పన్నులు తగ్గించడం. మిందిలైన అంశాలు వున్నాయి టాఫ్ హార్ట్లీ చట్టాన్ని కొంత సంస్కరించి అనుసరించడం, రైతులకు ఇస్తున్న అండలను తొలగించడం, పౌరస్వత్వ హక్కుల రక్షణ విషయంలో ఏరాష్ట్రం అధికారాన్ని ఆ రాష్ట్రం చేతుల్లోనే వుంచడం, మిందిలైనవి ఈప్రణాళికలో ఇతర విషయాలు.

రేడియో

జూలై 15 మంగళవారం

విజయవాడ

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (ఎ) వలె, 7-30 మద్రాసు వలె, 8 ఆంగ్లమున వార్తలు.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు: హిందీపాఠము • వృక్ష జాలము వ్యాప్తి • నెట్టునుంచి కోసిన చిన్న కొమ్మల ద్వారా ప్రసంగము. 1 మద్రాసు (ఎ) వలె, 1-40 హిందీలో వార్తలు, 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (ప్రసంగం): బృందగానము హిందూ థియోలజీ, కాలేజి పాఠశాలా విద్యార్థులు: పాఠశాల దినచర్య, 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు రాబిన్ సన్ క్రూసో (ప్రసంగం), బృందగానము • ఎవరు కనుగొన్నారు. గ్రీన్ లాండ్ (ప్రసంగం).

సా॥ 5-30 ఎం. రంగనాయకమ్మ (గాత్రం), 5-50 చల్లపల్లి కృష్ణమూర్తి: వయొలిన్, 6-10 స్థానిక ప్రకటనలు- వాతావరణం 6-20 గీత మంజరి (రి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం; జయమనోహర జగజ్జననీ (గేయం), విశేషాలు, వ్యవసాయగోష్ఠి, ప్రకటనలు, ధరలు, వాతావరణం; స్టేలెటున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం, గోష్ఠిగానం; 7-30 సంగీత శిక్షణ; చివరి రోజులు: వారి బాల పోమరాణులు (రూపకం) 8 యం. రంగనాయకమ్మ (గాత్రం); 8-30 చల్లపల్లి కృష్ణమూర్తి వయొలిన్; 9 ఆంగ్లమున వా॥ 9-15 పారస్యతం లో ప్రాత్తపోకడలు శాస్త్ర విజ్ఞాన స్థారణి.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రాగతం; 7-15 తమిళమున వా॥ 7-30 కె. పద్మవాణి (గాత్రం) 8 ఆంగమున వార్తలు.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 1 మహిళామండలి: చిత్రోద్యమయుగళగీతం; పగటి కలలు: కుటుంబ ఖర్చులలో పొదుపు; సారంగ వాద్యం; వార్తా సమీక్ష. 1-30 గీతమంజరి (రి); 1-40 హిందీలో వార్తలు, 1-50 తెలుగున వా॥ 2 మద్రాసు (బి) వలె, 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు (తమిళం) 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు (తమిళం); 4-30 పాశ్చాత్య సంగీతం (రి);

సా॥ 5-30 కె. రామదీక్షిత్ వయొలిన్; 6 ఆంగ్లమున వా॥; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; వాణిజ్య వా॥ (ఆంగ్లం); 6-20 వి. యస్. రామయ్యంగార్; 7 గీతమంజరి (రి); 7-15 తమిళమున వా॥; 7-30 మిళగు ఉన్నతి (తమిళప్రసంగం); 7-45 ఇండిక్కుడి పిచ్చైక్కణ్ణు పోదరుల నాదస్వరం; 9 ఆంగ్లమున వా॥; 9-15 హిందీపాఠము, 9-30 మద్రాసు (బి) వలె; 10 వాద్య పరిగీతము (రి);

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥; 7-15 పాల ఘాట్ కె. వి. నారాయణస్వామి (రి), 7-30 మద్రాసు (ఎ) వలె;

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు; హిందీపాఠము; వృక్షజాలము - వ్యాప్తి (ప్రసంగం); 1 గీతమాలిక (రి); 1-30 ఆంగ్లమున వా॥; 1-40 గీతమంజరి (రి); 1-50 తెలుగున వా॥; 2 సారంగి; విలయ విద్వాంసుడు; 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ఏసాఫ్ కథలు; బృందగానము; హిందూ థియోలజికల్ పాఠశాలా విద్యార్థులు, పాఠశాలా దినచర్య; 2-30 మద్రాసు (ఎ) వలె; 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు. రాబిన్ క్రూసో బృందగానం ఎవరు కనుగొన్నారు. గ్రీన్ లాండ్ 4-80 మద్రాసు (ఎ) వలె.

సా॥ 5-30 మద్రాసు (ఎ) వలె 6-20 శుద్ధానంద భారతి కృతులు (రి) గ్రామస్థుల కార్యక్రమం జయ మనోహర (గేయం) విశేషాలు, వ్యవసాయగోష్ఠి, ప్రకటనలు, ధరలు, వాతావరణం 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం, గోష్ఠిగానం, 7-30 మిరియము ఉత్పత్తి (ప్రసంగం) 7-45 మద్రాసు (ఎ) వలె 9-15 మరుమురై (తమిళ నాటిక) 9-30 శాకుక్కుడి అయ్యాస్వామి (నాత్రం) 10 మద్రాసు (ఎ) వలె.

హైదరాబాద్

ఉ 7 తెలుగున వా॥ 7-15 బిహాగ రాజారావు వీణ, 8 ఆంగ్లమున వా॥ 8-15 ఘజలే జైనుల్ ఆబిదీన్ 8-25 ఖ్యాల్, భాటియార్, ఠుంగూరులకర్జి 8-45 సితార్ కె. ఇ. జాషువా 9 ఉర్దూలో వా॥

మ 12-30 గీత్ పంగ్రహ్ (రి) 12-50 మహారాష్ట్రమున వా॥ 1 అమీర్ బాయ్ (రి) 1-10 కదంబం (రి) 1-30 ఆంగ్లమున వా॥ 1-40 గేయమాల (రి) 1-50 తెలుగున వా॥

సా 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా॥ 6-10 స్థానిక ప్రకటనలు 6-15 ఖ్యాల్ శ్రీ ధూంధూమీలకర్జి 6-35 సితార్ కె ఇ జాషువా 6-45 గ్రామ సీమ, గీత వళి, యుగకృష్ణమూర్తి 7 తెలుగున వా॥ గ్రామ సీమ, నిరాడంబర జాతీయము ప్రసంగం తరంగాలు బి. యల్. నారాయణరావు వేణువు (రి) విశేషాలు, మాక్రెట్ ధరలు, వాతావరణం 7-45 కన్నడమున వా॥ 8 ఉర్దూలో వా॥ 8-15 మార్వాడి భజనలు (ప్రసంగం) 8-30 ఘజలే జైనుల్ ఆబిదీన్ 8-40 ఖ్యాల్ బందీ ఠుంగూరులకర్జి 9 ఆంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 కె. హనుమంతరావు వీణ.

ఇరిగేషన్ డిమాండు ప్రతిపాదన

రంగారెడ్డిగారి ప్రకటన

మదరాసు, జూలై 12: "ఆర్థిక మీమాంస ఎక్కువచేయకుండా ప్రజల మేలే ప్రధానంగా తలచి ఇరిగేషన్ స్కీములు ప్రభుత్వంవారుధారాళంగా అమలుపరుస్తున్నారు. పంచవర్ష ప్రణాళికలో ఈ ఏడాది అధిక ఖర్చు అవుతోంది" అని పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ రంగారెడ్డి ఇన్వాళ మధ్యాహ్నం అసెంబ్లీ డిమాండ్ నం 8. "ఇరిగేషన్ క్రింద రూ 2,17,67,700 మంజూరు కోరుతూ అన్నారు

పంచవర్ష ప్రణాళిక అనుబంధకార్యక్రమంలో కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు (మొదటి దశ) గండికోట ప్రాజెక్టు తుంగభద్ర హైలెవల్ కాలవ, రామపాదసాగర్ ప్రాజెక్టు మొదలైనవి చేర్చబడివున్నట్లుకూడా మంత్రి గారు తెలియజేశారు.

అయితే కృష్ణా పెన్నారు ప్రాజెక్టు విషయమై ప్లానింగ్ కమిషన్ నియమించిన పాంకెకర్ పునర్విమర్శ సంఘం (ఖోస్లా కమిటీ) వారి నివేదిక ఇంకా చేరలేదని చెప్పారు

డిమాండును ప్రతిపాదించి రాష్ట్రంలో ఇరిగేషన్ కార్యక్రమమును సమీక్షించిన మంత్రిగారు ఇంకా ఇల్లా తెలియజేశారు.

అన్ని డిమాండ్ల క్రింద మొత్తంమీద ఇరిగేషన్ క్రింద 12 కోట్ల 76 లక్షలు ఖర్చు అవుతుంది.

ఇంత మొత్తం లోగడ ఎన్నడూ కాలేదు. ఇరిగేషన్ క్రింద 1950-51 లో 7 కోట్ల 12 లక్షలు, 1951-52 లో 11 కోట్ల 74 లక్షలు బడ్జెటులో కేటాయించబడెను. ఇరిగేషన్ కార్యక్రమం మూడువిధాల నడుస్తున్నది. ఒకటి స్వల్ప కాలంలో పూర్తిఅయ్యే సస్యాభివృద్ధి స్కీములు మెట్టప్రాంతాలలో పని జరుగుతోంది. 12 లక్షల 65 వేల ఖర్చున 25 స్కీములు పూర్తిఅయి 48 లక్షల 48 వేల ఖర్చున రాయలసీమలో 13 స్కీములు అమలు జరుగుతున్నవి. సర్కారులలో 88 లక్షల 5 వేల ఖర్చున 69 స్కీములు పూర్తిఅయి 1 కోటి 41 లక్ష 4 వేల ఖర్చున 62 స్కీములు అమల్లో వున్నవి తమిళనాడులో 65 లక్షల 30 వేలతో 58 స్కీములు పూర్తిఅయి 92 లక్షల 54 వేల ఖర్చున 48 స్కీములు జరుగుతున్నాయి. మలబార్ ద. కెనరాజిల్లాలో 2 లక్షల 90 వేల ఖర్చుతో 27 స్కీములు పూర్తిఅయి, 22 లక్షల 83 వేల ఖర్చుతో 70 స్కీములు అమలు జరుగుతున్నాయి. పూర్తి అయిన స్కీములవలన మొత్తం 69,800 యకరాలు ఆయకట్టు క్రిందకి వచ్చినవి. అమల్లోవున్న స్కీములు పూర్తిఅయినప్పుడు 80 వేల ఎకరాలు ఆయకట్టు క్రిందకి రాగలదు. అమల్లోవున్న స్కీముల్లో శ్రీ కాకుళంజిల్లా రాళ్లిగడ్డ ఆయకట్టు విశాఖపట్నంజిల్లా కోలిపల్లి ఆయకట్టు తూర్పుగోదావరిజిల్లా కోరింగ లంక ప్రాజెక్టు, పశ్చిమగోదావరిలో కానూరు స్కీము నెల్లూరు లో మన్నేరు ఆయకట్టు, కర్నూలులో కొల్లిమాగులవాగు తగ్గేరు రిజర్వాయర్లు కడపలో గోదేరుచెర్వు స్కీము, అనంతపురంలో పెన్నారుకు ముగ్వతిప్రాజెక్టున్నూ ముఖ్యమైనవి.

ఇటీవలనే చిత్తూరు జిల్లాలో కాళహస్తివద్ద స్వర్ణముఖిమీద ఆనకట్ట మంజూరైనది. ఇందులోనే తిలాక్ పునరుద్ధరణస్కీము ఇమిడివుంది. అనగా మైనరు ఇరిగేషను. పూర్వం నుంచి వున్న మునూరు 85 వేల పాగుబడి చెర్వులు చాల దిబ్బ వేసుకొనిపోయి పొలాలు పాగుకావటంలేదు. లోతు పూడికనుండువానాకాలంలో గూడా చెర్వులు ఉపయోగంగాలేవు. అందువలన త్వరితి పంటలకు దీని మరమ్మతు అవసరం కొత్తగూములను పాగుక్రిందకి తేవటంకన్న వున్నవానికి తగిన నీటి వసతు కల్పించటం ఈ స్కీము ఉద్దేశ్యం.

ఇంతవరకు 34 లక్షల ఖర్చుతో 902 చెర్వులు పూర్తి అయినాయి అమలులోవున్న 1689 నిర్మాణములలో 539 సర్కార్లలో 187 రాయలసీమలో 860 తమిళనాడు 58 మలబార్, దక్షిణ కెనరాలలో వున్నాయి దీనికి రు 75 లక్షల ఖర్చు అంచనా వేయబడింది.

కార్యక్రమం 2వ భాగంలో మధ్యతరహా ప్రాజెక్టులు వున్నాయి. మణిముత్తార్ మలం ప్రజా ప్రాజెక్టులకు చేరి 4 కోట్లు అగును. మెట్టూరు కాల్వల స్కీముకు రు 2½ కోట్లు, రొంపేరు, మలగూర్ ప్రాజెక్టులకు చెరి కోటిన్నర ఎగువ పెన్నార్, భైరవానితిప్ప, ఆరణియార్ ప్రాజెక్టులకు ఒక్కొక్కదానికి కోటిలోపు, రాళ్ళపాడు మంగళేరి రిజర్వాయర్లకు చెరి అరకోటి ఖర్చుఅగును ఇదేగాక కృష్ణా గోదావరి కాలేరు డెల్టాలలో కొన్ని చిన్నపనులు అయినవి, పూర్తి అవుతున్నవి.

మూడవ భాగంలో తుంగభద్ర ప్రాజెక్టు, దిగువభద్రానీ ప్రాజెక్టుఉన్నవి. మొదటిదానికి 18½ కోట్లు, రెండవదానికి 9½ కోట్లు ఖర్చు అంచనా వేయబడింది. కర్నూలు విద్యుచ్ఛక్తికూడ ఉత్పత్తి అవుతుంది.

వీటన్నిటికి డబ్బు లభించటం సులభంకాదు ఖర్చులు విపరీతంగా పెరిగినవి చేబట్టినవానిని పూర్తిచేయటానికి ధన లేదు. అందువలనే పూజ్యపాదులైన రాజగోపాలాచారి. చాల ఆవశ్యకం అంగ పి. డబ్ల్యు. డి రక్షణ ద్విత్రీయ శ్రేణి పథకాలు అన్నారు వున్నవి చాలదు. డబ్బు పుట్టదు అందువలన భారత ప్రభుత్వ సహాయం అడగ్గా వారు నిరుడు కొంత అప్పు ఇచ్చి వున్నారు. ఈ ఏడాదికికూడా ఇస్తామని అన్నారు. భారత ప్రభుత్వానికి ఇందుకు చాల కృతజ్ఞులము తలపెట్టిన పనులకు చేతిలో డబ్బు చాలదు కనుక ఎప్పటికప్పుడు పైకం చూసుకుంటూ పనుల నిర్వహణను మందగించవలసి వుంటుంది. ఇవే ఇల్లా వుండగ కొత్త స్కీములు ఎల్లా చేబట్టటమా తెలియకుండా వుంది. వచ్చే రెండేళ్ళలో లభించే ధనం కూడా పెట్టుకున్న పంచవర్ష ప్రణాళికకే చాలదు. అభివృద్ధి పన్నువల్ల కొంతి వసులు బాటు అయి కొత్త స్కీములకు డబ్బు మిగులవచ్చును. ఎల్లాగైనా ఇరిగేషన్ పనులను కొనసాగించవలసినదే కృతనిశ్చయులై వున్నాము. ఎక్కువ భూమి ఆయకట్టు క్రిందకి వచ్చి పంటయెక్కువ కాగల స్కీములనే ప్రాధాన్యం ఇవ్వవలసి వుంటుంది. ఆ సూత్రం మీదనే కొత్త స్కీములను మంజూరు చేయవలసి వుంటుంది ఇంతవరకు భారత ప్రభుత్వం సస్యాభివృద్ధికి తెలుగు పునరుద్ధరణకు అయ్యే ఖర్చులో సగం భరిస్తూ వచ్చారు కాని ఇప్పుడు అమలు జరుగుతున్న స్కీములకు మాత్రమే ఖర్చులో సగం ఇస్తామనీ కొత్తవానికి వాటిగో వంతు సహాయం మాత్రం చేస్తామన్నారు అమలు అవుతున్న స్కీములు 715 కొత్తవి 15 వున్నాయి. వీటిక్రింద ఈ సంవత్సరం రు 60 లక్షలు ఖర్చు అవుతుంది. కొంతవరకు పని జరిగిన 1776 చెర్వు పనులు గూడ నిర్వహించబడుతున్నవి. ఈ చెర్వు పనుల క్రింద ఈ ఏడాదికి రు 60 లక్షలుకేటాయించబడింది. ఈ స్వల్ప కార్యక్రమం కూడ పోరుగానే వుంది. డబ్బు ఇబ్బంది ఏమైనా వీలైనన్నిమార్గాలు చేయుటకు ప్రభుత్వం విశ్వయించినారు. మిగిలిన అన్ని స్కీముల క్రింద భారత ప్రభుత్వం అప్పుగ ఇచ్చేది రు 5 కోట్ల 80 లక్షలు కలుపుకొనిరు 7 కోట్ల 7 లక్షలు ఈ సంవత్సరం ఖర్చు అగును.

తుంగభద్ర క్రింద 1953 మధ్యలో సాగు మొదలవుతుంది.

ముందాలోచన ఏమన అనుకున్న ప్రకారం 1955 కి పని యావత్తు పూర్తి చేయ గల్గితే అది పెద్దదినమే అయినప్పటికి రు. 145 కోట్ల ఖర్చుల 11 ప్రాజక్టులను అనుబంధ కార్యక్రమంగా రచనా సంఘం వారికి సూచించాము. ఈ కార్యక్రమంలో కృష్ణా పెన్నార (మొదటిదశ) వైగై, గండికోట, అమరావతి (కోయంబతూరు) కన్నరపుజా పాతనూరే, కృష్ణగిరి, తుంగభద్ర హైలెవల్ కాలవ్ రామపాదసాగర్ మొదలయినవి వున్నవి. కనుక వీనికి పూర్వపు వాటికి డబ్బు లేనప్పుడు కొత్తవానిని గూర్చి ఆలోచించటం వ్యర్థం ఒక ప్రాజక్టు తలపెట్టటమంటే అనేక విషయాలు ఆలోచించవలసి వుంది. నేటి అంచనాలు పని ప్రారంభమయ్యే వాటికి పాతవై పోతాయి. అంతేగాక అనవసరమైన ఆశలు కల్పించట మవుతుంది ఆర్థిక స్థితి చక్కబడేవరకు కొత్త స్కీములను శాస్త్రం చేయటం మంచిదన్నారు.

పబ్లిక్ వర్క్సునాళ్ళ చాకచక్యమును సమర్థతనూ ప్రశంసించి మంత్రిగారు డిమాండును ప్రతిపాదించారు.

నీటిపారుదల ప్రాజెక్టులపై చర్చ

ప్రతిపక్షనాయకులు తెన్నేటి విశ్వనాథంగారు ప్రభుత్వఖర్చు ప్రతిపాదనను ఎదిరిస్తూ కోతితీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ఇల్లా అన్నారు. మంత్రిగారి ప్రసంగంలోని ఆఖరు వాక్యాలు వింటూంటే మాకు నిరాశ్వాసం కల్గించింది. ప్రజలకు కొత్త ఆశలేమీ వారి మాటలవల్ల కలుగలేదు. కొత్తస్కీము ఏమీ ఎత్తుకోము అన్నారు. దర్యాప్తు ముగిసిన వాటిమాట ఎత్తివద్దన్నారు. సప్లిమెంటరీ ప్రణాళికలో కృష్ణా పెన్నారు, రామపాదసాగరు మున్న గల ప్రాజెక్టులన్నీ చేర్చునన్నటుల మంత్రిగారు చదివారు. అది మనలను నమ్మమంటారు. మనకు పాలుకు 3 రు లక్ష టన్నుల లోటుఉన్నది. 2.5 లక్షల టన్నుల లోటు భర్తీస్కీములు మనవారు పంచవర్ష ప్రణాళికను సమర్పించారు ప్రభుత్వంవారు తమ నిర్ణయాన్ని ఇదివరకే చేసుకున్నారు. కృష్ణా పెన్నారు గూర్చి వారి మనస్సు నిర్మలంగా లేదు. మంత్రిగారు రాష్ట్ర పటాన్ని చిన్నగా చూసినటులు కనిపించలేదు. కృష్ణా గోదావరి నదులు కొట్టవచ్చినటులు కట్టేగుట ప్రాజెక్టుల నిర్మాణానికి వారికగండ్లకు కనిపించడం లేదా? సస్యాభివృద్ధి నిమిత్తమని చిన్న చిన్న ప్రాజెక్టులకు పూనుకోవడం ఎక్కువ ప్రయోజనం అవ్వదు. మంత్రులు పది, పదిహేనేళ్ల క్రితం వలెనే పెక్కు టేరియట్ వారు వ్రాసిన ప్రకారమే నడుచుకోవలెనా? రెవన్యూమంత్రి ఉత్తర సర్కారులకు పోయినప్పుడు ఆంధ్రులు గోపాలనూ 'నందికొండ' 'నందికొండ' జయజయధ్వానాలు చేస్తున్నారనిగమనించారు. పబ్లిక్ వర్క్సుమంత్రి కొత్తప్రాజెక్టు ఎత్తుకోమన్నారు మంత్రిగారు కృష్ణా పెన్నారును గూర్చి మాచ్చటించారు. ప్రభుత్వంవారు తయారుచేసిన ప్రణాళిక ప్రయోజనకారిగాదు. అది మార్చాలి పులిచింతలనుగాని నందికొండనుగాని తీసుకోండి. మీకు ఇష్టంలేకపోయినా పులిచింతల కట్టాలని నేను అంటాను. ఒకవంక కృష్ణా పెన్నారు స్కీము ఖోస్లా కమిషను దగ్గిరఉండగానే ఇది కట్టడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నట్లు మంత్రిగారు మాట్లాడారు కృష్ణా పెన్నారు ప్రాజెక్టు ఇప్పటి ప్రకారం కడితే కృష్ణాజిల్లావాసులకు నీరు దక్కదు. పులిచింతల ప్రాజెక్టు పద్దనడానికి రాజకీయద్వేషమే కారణం ఈ విషయంలో ప్రభుత్వం నిర్మలమైన మనస్సుతో వ్యవహరించాలి. లేకపోతే ప్రభుత్వంఉన్నా లేనటులే ప్రతిపక్షం చెప్పినంతమాత్రాన వినరాదని అనుకోరాదు. ప్రభుత్వం తప్పు ప్రణాళికనే పూనుకోవడానికి నిర్ణయించినటుల ఉన్నది మంత్రిగారు తమ అభిప్రాయం మార్చుకోవాలి. ప్రజా ప్రభుత్వంలో మంత్రిఅయిన వారెవరూ వారు చెప్పినటుల చెప్పేఉంటారు. గుంటూరులో 20% నీటి పారుదల ఉన్నది. అక్కడ అంతే పారుదల ఉన్నప్పుడు 85% నీటి పారుదల ఉన్నదని అంకాటుకు గాని, 61% నీటి పారుదలఉన్న నెంగల్పట్టుకు గాని కొత్తగా నీరు ఇస్తామనడం సబబాఅని అడుగుతున్నాను ముందు గుంటూరుసంగతి చూడవలసరంలేదా?

'ఉడ్రికపడకండిఅని ముఖ్యమంత్రి అన్నారు. రెండు జీవనదులు వృథాగా పారుతున్నప్పుడు, భూమి పుష్కలంగా కంటికి కనిపిస్తున్నప్పుడు, దానిని చూడకుండా వదలివేస్తే ఉడ్రికపడనివారు ఎవరుఉంటారు? ఉడ్రికం ఆంధ్రీల దోమమని నేను అంగీకరిస్తాను ఇట్టి దారుణమైన పరిస్థితులు ప్రత్యక్షంగా కనిపిస్తున్నప్పుడు ఉడ్రికపడకపోతే ఈ మంత్రివర్గం ఉండి ప్రయోజనంలేదు. (హర్షం) గత 15 ఏండ్లుగా నడిచిన వ్యవహారాలనుచూసి మంత్రిగారు ఆగ్రహం తెచ్చుకుంటే నేగాని సర్వంగా తమ కర్తవ్యాన్ని మరవేర్చలేరు.

నేను ప్రాంతీయ ద్వేషంతోను, భాషా ద్వేషంతోగాని ఈ మాటలు చెప్పడంలేదు. రెండు జీవనదులు, పుష్కలమైన వర్షపు ప్రవాహములు ఉన్నప్పుడు ఇంజనీర్లు విటిని సద్వినియోగం చేసుకోవాలని చెప్పకపోతే వారు తమవిధిని సరిగా నిర్వహించినారని అనగలమా?

సస్యాభివృద్ధి ప్రణాళిక

ఔమపద్దుక్రింద చర్చ జరిగినప్పుడు రాయలసీమలోనే గాక, గుంటూరు మెట్టభాగాల్లోను, మలబారు, రామనాథపురం, దక్షిణ అర్కాటు, చెంగల్పట్టు, ఉత్తరార్కాటు జిల్లాల్లో కొన్ని ప్రాంతాలు ఔమానికి గురి అయి ఉన్నవని దీనించి అయిదేళ్లు సస్యాభివృద్ధి కార్యక్రమం అమలు చేసి 69 వేల ఎకరాలు పాగులోకి తెచ్చామన్నారు. ఈ అంకెలు చూస్తే కొంచాలు ఇది జయప్రదమైందో లేదో, వేరే వ్యాఖ్యానం అవసరంలేదు. పూర్వం ప్రభుత్వం తమ కర్తవ్యాన్ని సరిగ్గా నిర్వహించలేదు.

భారతప్రభుత్వం 14 కోట్లు బ్లాకు గ్రాంట్లు ఇవ్వగా ప్రభుత్వం దాన్ని వినియోగించుకోలేక పోయింది ఆరు కోట్లు తిరిగి ఇచ్చివేయబడినవి. 5 కోట్లు రూపాలు విలువగల ఎరువు కొంటే కోటి 50 లక్షల విలువగల ఎరువులు పంచలేకపోయింది. ప్రభుత్వం పూర్వప్రభుత్వ పొంథాసిండి నూరాలి. పాత పేరు వదలి ప్రతి వ్యవహారానికి కొత్త ఫైలు ప్రారంభించాలి.

"కాని ప్రభుత్వం ఏమి చేస్తోంది? ప్రాజెక్టులను ఆపుచెయ్యడానికి యత్నిస్తోంది. అని నేను అనగా కాదని మంత్రిగారు అన్నారు వారి ప్రసంగంలో చెప్పాండేమి" 115 స్కీములు మాత్రమే అమలు చేస్తున్నాము అన్నారు. స్కీములను మందం చేశామని అంటే దాని అర్థంఏమి! మంచిముమ్మరంలో ఉన్న స్కీములను మెల్లిగా నడిపించడం సబబా? ఆహార కొరత అని అంటూ ఉన్న ఈ రోజుల్లో నీటిని ఆపడం తగునా? మేము నేటినీ ఆపలేదని మంత్రిగారు అన్నారు. విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరును అడగండి కంట్రాక్టర్లదగ్గిర అగ్రిమెంట్లు అయిన పీ టెండర్లు తీసుకున్నపీ ఏడు స్కీములుగూడా నిలుపుదల చేశారు. ఇందువల్ల వచ్చే లీగల్ చిక్కులుగూర్చి వారు కోర్టుకువెళ్లి ప్రభుత్వంపై దావా చేసే సంగతిగూర్చి నాకేమీ బాధలేదు గాని అగ్రిమెంట్లుగూడా అయిపోయి, నిర్మాణానికి సిద్ధంగా ఉన్న స్కీములను ఆపు చెయ్యడం ఏమి న్యాయమని అడుగుతున్నారు.

పంశధార

శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టును ప్రభుత్వం ఎటుల పాగిస్తున్నారో చెప్పదలచుకున్నాను. దిగువభద్రకాని ప్రాజెక్టువల్ల లక్ష ఎకరాల కన్న సాగులోకి రాదని మొదట అనుకున్నారు. అయితే రాజకీయ వత్తిడి వల్ల దాన్ని ఇంజనీర్లు రెండు లక్షలకు మార్చారు. వంశధార గిట్టుబాటుఅయ్యే స్కీము. దిగువ భద్రాని నష్టం వచ్చే స్కీము ప్రయోజన కరమైన ఈప్రణాళికను, నష్టంవచ్చే ఆ స్కీమును కలిపి నడిపితే మొత్తంమీద లాభంఅని అప్పుడు ఆమంత్రి అంగీకరించారు. గానీ క్రియలో ఏమి జరిగిందో? దిగువ భద్రాని శరవేగాన సాగిపోతోంది వంశధార ఇంకా దర్యాప్తు పరిశోధన అంచనాలు, అవే అవస్థ దాటిపోలేదు. నేను దీనికి ఫలానివారు దోషులని నిందించను. జర్జినవభ, వ్యవహారం ఎల్లా నడుస్తోంది చెప్పడానికి ఈ ఉదాహరణ ఇచ్చాను. వంశధార ప్రాజెక్టువల్ల రెండులక్షల ఎకరాలు సాగులోకి రాగలవు దిగువభద్రాని ప్రాజెక్టు క్రింద రెండు లక్షల ఎకరాలు సాగులోకివస్తే తంజావూరు జిల్లాలో లక్ష ఎకరాలు దెబ్బతింటాయని అనుభవజ్ఞులైన ఇంజనీర్లు అంటున్నారు తంజావూరు జిల్లాలోని భాగ్యవంతులైన మిరాశీదార్లు ఈ సంగతిని గమనించెదరు గాక.

"మెట్టూరు ప్రాజెక్టు క్రింద 4లక్షల 88 వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. వీలే ఇంతవరకు 8 లక్షల 88 వేలకన్న సాగుభూమి మించలేదు. ఇది ఇంకా గిట్టుబాటుకాలేదు. ఇక్కడ మొదట రైతులు నీటితీరువా ఇస్తామని ఒప్పుకొన్నారు. కొంత శౌర్యముగా మొదట 6 రూ. ఇచ్చి బదులు రూ. పేస్తు దాన్ని స్థిరపరచామన్నారు. కృష్ణా గోదావరిజిల్లాలో 15%, 20% గిట్టుబాటుగా ఉన్న నీటితీరువ ఎకరాకు 6-4-0 వరకూ వసూలుచేస్తున్నారు. కొందరు రైతులు లాభం పొందినందువల్ల వారు చింతలేదు. కాని ఆయా ప్రాంతాలమధ్య తారతమ్యాన్ని ప్రభుత్వంవారు ఎల్లా పాటిస్తున్నారో ముఖ్యమంత్రి గమనించాలని గోరుతున్నాను. అల్లా అయినా పెట్టూరు కాల్వ స్కీముల క్రింద కొత్తపనులు ఎల్లా ప్రారంభించదలచారో ఆశ్చర్యంగా ఉంది. పూర్వప్రభుత్వం వ్యయభారంగల స్కీములకు పూనుకొన్నారు గాని పంటను కూర్చి తలపెట్టలేదు. ఎకరానికి 2 వేలు 3 వేలు 4 వేలు గూడా దుబారాగా వచ్చించారు. అందువల్ల నే ఈవాడు మనకిదురవస్థ వచ్చింది"

తుంగభద్రలో లెవెల్ కాల్వతో కలిపిగూడా ఎకరానికి 4 తేళ అయిదు వందలకుమించి పెట్టుబడి మించదు. 120 కోట్లు ఖర్చు అవుతుందన్న రామపాద సాగరమువకుగూడా ఎకరమునకు రూ 650-700 లకు పెట్టుబడి మించదు గిట్టుబాటు చూసుకుంటే విశాఖపట్నం, మలబారు రామనాథపురంవంటి జిల్లాల్లో కొన్ని ప్రణాళికలకు పూనుకోవడానికి సాధ్యంగాక పోవచ్చు. ఇందు విషయమై పూర్వప్రభుత్వం నిబంధనలు మార్చినందుకు అభినందిస్తున్నాను. అయితే ప్రయోజనంలేని స్కీములకోసం 18 కోట్లు, 20 కోట్లు డబ్బును వెచ్చించినప్పుడు 7 ఏళ్ళవరకు, 9 ఏండ్లవరకు ఒక్క గింజఅయినా బయటికి రావప్పుడు ఇంతకన్న దుబారాఏమి ఉంటుంది? ఇంతకన్న ద్రవ్యోల్బణం ఏమిఉన్నది. పేదప్రజలనుండి వసూలుచేసి డబ్బును, ప్రయోజనకరంగాను లాభకరంగాను వెచ్చించాలి. తక్కువ ఫలితాలు కనిపించే ప్రణాళికలను అమలుపరచాలి

"పూర్వంనుంచీ ఉన్న 85 వేల చెర్వులలో ఈ ప్రభుత్వం 902 చెర్వులకన్న మరమ్మతు చెయ్యలేక పోయింది. కొత్తచెర్వులను మరమ్మతుకు పూనుకోమని రెవన్యూమంత్రి చెప్పినప్పుడు వారికి తృప్తికలుగలేదు. సస్యాభివృద్ధి ఉద్యమం విఫలమైంది. చెర్వుల మరమ్మతు ఉద్యమం తృప్తికరంగా పాగలేదు. పెద్ద ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వానికి కలవిధానం అంటూలేదు (నవ్వు) తుంగభద్ర స్కీము అయినా 1945లో పూనుకున్నారు గనుక పాగిపోతోంది.

పరిపైన స్కీముల పరిశోధన సాగించారు. ఇప్పుడు మన మంత్రిగారు కొత్త జ్యోతులను చూడదలచుకోలేదనీ కట్టు మూసుకున్నారు నీ అంటున్నారు."

"ముఖ్యమంత్రి ఒకచో పబ్లిక్ వర్క్సునాళ్ళ తమ రెండో శత్రువు అని అన్నారు. ఇది నూటికి ఇంతే పంపకం అని కేటాయించకున్న 'విభాగాళ్ళు' అని మరొకరు అన్నారు. దీన్ని ప్రథమ శత్రువుని అనాలి కంట్లుండి చూడ దలచుకున్నవారికీ, నెలులుఉండి వినదలచుకున్నవారికీ ఈ శాఖలోని లంచగొండితనం బాగా వెల్లడి గాగలదు. మా జిల్లాలో ఒక చోట ఒక రహస్తానిర్మాణం జరుపబడింది. ఎందుకు అపబడిందని విచారించగా నూపర్వయిజరుగారికి, వారిపై వారికి మామూళ్లు ముట్టకపోవడం కారణమని అన్నారు. ఇదిఒక్కటే నిదర్శనం గాదు పబ్లిక్ వర్క్సునాళ్ళలో ముఖ్యమంత్రి అన్ని స్థానాల్లోను జరుగుతున్న లంచగొండితనాన్ని నివారించడానికి కంకణం కట్టుకోవాలి" ఇతర శాఖల్లో దుర్నీతి నిగూర్చి నేను అంతగా బాధపడను. పబ్లిక్ వర్క్సునాళ్ళ నిర్మాణశాఖ. ఇది ప్రభుత్వానికి, ప్రజకు జీవం. ఇది ప్రాణం ఇది చెడిపోయినప్పుడు ఇక జీవితమే నాశనమై పోతుంది ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి పూర్వం చాలా శ్రద్ధవహించేవారు. ఇప్పుడు అంతశ్రద్ధ చూపుతున్నటుల కనిపించదు. కంప్లయింటు ఒక్కొక్కప్పుడు అతిశయోక్తులని అనుకుందాము. ఏమైనా ఈప్పబ్లిక్ వర్క్సునాళ్ళను ముఖ్యమంత్రి అధ్యంతశుద్ధిచేయ్యాలి. పునర్నిర్మాణం చెయ్యాలి. లేకపోతే మనకృషికి కీర్తియుక్తులూ అంతా వ్యర్థం, వ్యర్థం ఈ అసంతృప్తి కరమైనస్థితిని మార్చడానికి ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. నేను చెప్పిన దానితో ప్రతివారూ ఏపార్టీకి చెందినా ఏకీభవిస్తారనుకుంటాను. ఈ శాఖను కొత్త పుంతను తొక్కించాలి. నూతన వరవడి శోధను ఈశాఖ జీవితంలో తీసుకురావాలి.

శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు: కృష్ణాజిల్లాల పంపకాన్ని గూర్చి నేను నిన్న చెప్పినమాటలనే పునశ్చరణ చేస్తున్నాను. దానికి నేను కట్టుపడి ఉన్నాను. ఈ విషయమై స్వేచ్ఛగా చర్చచేయవచ్చు. ప్రభుత్వమనస్సు నిర్మలంగానే ఉన్నది. ఈ విషయం చెక్కుచెదరకుండా

అసెంబ్లీలో బడ్జెట్ డిమాండ్లపై చర్చ ప్రారంభం

క్షామ నివారణ కృషికి 48 వేలు

రెవెన్యూమంత్రి ప్రతిపాదనకు ఆమోదం

మదరాసు, జూలై 12. మదరాసు అసెంబ్లీ నేడు స్పీకరు శ్రీ జె. శివషణ్ముగంపిళ్లైగారి అధ్యక్షతను సమావేశమైనపుడు ప్రశ్నోత్తరాలకు తరువాత బడ్జెటు డిమాండుల చర్చ ప్రారంభమైంది. క్షామ నివారణ పద్దుకింద 48 వేలరు ల డిమాండును రెవెన్యూ మంత్రి మాణిక్యవేలు నాయకర్‌గారు మొదట ప్రతిపాదించారు. చర్చ అనంతరం సభ ఈ పద్దును ఆమోదించింది.

సభాధ్యక్షుడు శ్రీ సి. సుబ్రహ్మణ్యంగారు సభ ప్రారంభంకాగానే డిమాండులు చర్చించే పద్ధతి క్రమమును తెలియజేస్తూ ప్రథమంలో క్షామం యిరిగేమను మంత్రులుఉద్యోగులపద్దు జిల్లాపరిపాలన ఎక్సైజు,పోలీసు,విద్య, మెడికల్ పరిశ్రమలు, పబ్లిక్ హెల్త్ శాఖ, జారిస్టు, హరిజనాభ్యుదయం. విద్యుచ్ఛక్తి సహకారము, మీటారు బండ్ల చట్టముల పద్దులు వరుసగాచర్చకు తీసుకోవాలని చేసిన ప్రతిపాదనను సభవారు ఆమోదించారు.

క్షామనివారణపద్దు

రెవిన్యూ మంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు క్షామనివారణడిమాండుకు రూ 48000 గ్రాంటును మంజూరు చేయవలెనని కోరుతూ యిల్లా చెప్పారు. రాష్ట్రంలో క్షామం చాలా తీవ్రంగాఉంది.ఇది సామాన్య క్షామం కాదు. అయితేగ్గుగా వర్షాలులేక క్షామతీవ్రత మరింత దుర్భరమైంది. క్షామ నివారణ పనుల నిమిత్తం రెవిన్యూ లెక్కనుబట్టి రూ 48000 మాత్రమే తీసుకోవదలచియున్నట్లుచెప్పారు. వేరే విధులనుండి కూడా యీ కార్యాలయములకువ్యయ పరచడమనునని అన్నారు. క్షామప్రాంతాలలో పనిలేనివారికి పనులు కల్పించియు, గంజికేంద్రాలు ఏర్పరచియు ప్రభుత్వం సహాయం పరుచున్నదని తెలిపారు సభ్యులు కోరితీర్మానములు ప్రతిపాదించునపుడు చేసిన విమర్శలు విన్న తరువాత ఇతర విషయాలన్నిటిగూర్చి సమాధానం చెప్తామన్నారు.

శ్రీ వి. వి. రామస్వామిదాస్ కోరిన ప్రతిపాదిస్తూ "ఈ సంవత్సరం క్షామసహాయ కార్యక్రమమునకు కేంద్రంనుండి ఎంత సహాయం లభిస్తుందో తెలుపలేదు క్షామంశాశ్వతంగా నివారణ అవుటకు చర్యలు తీసుకోవాలి చెర్వులను లోతుచేయ వంకన్న చెర్వుకట్టలను పెంచుట మంచిది. మేజరు ఇరిగేషన్ పనుల సంగతిఎల్లా వున్నా ప్రభుత్వం మైనరు ఇరిగేషన్ స్కీములకు ప్రభుత్వంశ్రద్ధవహించాలి. ఆహారధాన్యములను సహకారసంస్థల ద్వారా విల్వచేయాలని" అన్నారు.

శ్రీ వి. చిదానందం (కడప) ప్రభుత్వం సహాయ కార్యక్రమం ప్రారంభించేటప్పటికే కొంతజనం చలసపోయారు. ఇటీవలవర్షాలువచ్చినా ఎక్కువ ప్రయోజనం కలుగలేదు. క్షామం శాశ్వతనివారణకు పూనుకోవాలి. ఇరిగేషన్ నిర్మాణములు కొనసాగించిన క్షామమును నివారించవచ్చును. కడపజిల్లాలో గండికోట ప్రాజెక్టువుంది. కృష్ణా పెన్నారుతో ముడిపెట్టి అడలు విరమించాలి. విరమించటానికి కారణం ప్రభుత్వానికే తెలియాలి ఇదేగాక గాదెనగడ్డకంచాలమ్మచెర్వు, లోయరు పగిలేరుప్రాజెక్టులు న్నా యి వీ ని ప రి శీ లించి వెంటనే నిర్మించాలి క్షామసహాయ కార్యక్రమం క్రింద ప్రారంభించిన రోడ్లనిర్మాణమును కొనసాగించాలి. మదేరు ప్రాజక్టును గురించి పరిశీలించాలి. అంబవరం గ్రామంలో ఒక చెర్వును నిర్మించవచ్చును. ప్రభుత్వం ఇస్తున్న అప్పులు సక్రమంగా సమానంగాపంపిణీ అవటంలేదు.

శ్రీ వి వరసింహారెడ్డి: (కడప) చాల కొద్దిమందికి రాయలసీమ స్థితి గూర్చి తెలుసును వర్షాలులేక అన్ని విధగతుల జనంబాధలకు లోనయ్యారు. ఎలిమెంటరీ స్కూళ్లలో విద్యార్థుల హాజరు కూడా తగ్గింది. రాజం పేట రాయచోటి చిత్తూరులనుండి పనికోసం వలసపోయారు. వారింకచోట కోట్ల కొలది విలువగలమాడిపోయాయి. ఇటీవల వర్షంవల్ల రాజంపేటలో 16 వేలు రాయచోటలో 17 వేల పశువులు పనికి రాయి. వర్షాభావం క్షామమునకు ఒక కారణమైనా ప్రభుత్వ ఆశ్రద్ధవలన క్షామం మరీ తీవ్రమైంది. మాజిల్లాలో గాదెనగడ్డ లోయర్ పగిలేరు ప్రాజక్టులున్నాయి. కాని వానికి ఏమీ చేయకపోగా కృష్ణా పెన్నారు ప్రాజక్టును కట్టి మాప్రాంతాన్ని ముంచివేయాలని చూస్తున్నారు. దరఖాస్తు ధార్లలో 25% కు కూడ అప్పులు ముట్టలేదు. ఈ అప్పులు పంపిణీలో అనేక దురంతాలు జరుగుతున్నాయి. దరఖాస్తు ఫారములను కూడా 6 అణాల నుండి 1-2-0 వరకు ఇచ్చికొనవలసి వస్తోంది కరణాలకు 10 లు వరకు ఇచ్చుకోవలసివస్తోంది బావులను లోతుచేయుటకు అప్పు ధనవంతులకే చెందుతోంది భూమిలేని వారికి ఏ సహాయం లభించటం లేదు 2 లక్షల జనాభాగల జిల్లాలో 8-కంజీ కేంద్రాలువున్నాయి. గవర్నరు వచ్చి వత్తుడు 100 వరకు ఈ కేంద్రాలను పెంచగోరాం. హాజరు 20 కి తగ్గినచోట మూసివేయవలదాం అన్నారు. గంజికేంద్రాలకు జనం రాకుండానిరుత్సాహపరుస్తున్నారు పనిలేదు ప్రాజక్టుక్రింద కాల్వపనినిమాత్రంమంజూరు చేశామన్నారు. ప్రాజక్టును మంజూరు చేయకపోవుటలో ఉద్దేశ్యమేమిటి?ప్రభుత్వం క్షామ నివారణకు వెంటనే చర్యలుతీసుకొని ఎడల ప్రజలు ప్రత్యక్ష చర్యకు దిగగలరు. కనుక క్షామం శాశ్వతంగా నివారణ అవుటకు చర్యలు తీసుకోవాలి.

శ్రీ సెల్వరాజ్ మాటలాడుతూ క్షామంవారణ ఎక్కువప్రయత్నం వచ్చించాలన్నారు.

శ్రీ ఆరిగాండర్ కామ నివారణకు ప్రభుత్వం రిజర్వునిధిని ఏర్పాటు చేయాలన్నారు.

సి. సుబ్బారాయుడు(అనంతపురం) నేను నిరంతరం క్షామంకు గురిఅయ్యే ప్రాంతంనుండి వచ్చిన దురదృష్టసభ్యుడను తప్రభుత్వం విజయనగరంరాజులు కట్టిన చెర్వులనుకూడా కాపుచేసి క్షామనివారణకు కృషి చేయలేదు. వర్షములు రాకపోవుటకు గల కారణములను పూర్వం బిటిమనుకాగాని ఇప్పుడు కాంగ్రెసుగాని పరిశీలించకుండా క్షామనివారణ పేరుతో అశాశ్వతము, నిరుపయోగమైన పనులను పాఠశాలలో కేటాయసాగిస్తూ లక్షలు ఖర్చు పెట్టుతున్నారు. దినబడి 4 అణాలకు తగ్గిన చోట పర్యవేక్షణలను బట్టిగాక గ్రామంవారీ గారిమనులు ఇవ్వాలి. నేటికీ కొన్నిచోట్ల గంజికేంద్రాలు వాప్రాంతంలోలేవు. ప్రభుత్వ సహాయం సక్రమంగా,సంపూర్ణంగా,సకాలంలో రైతులకు చెందుటలేదు. అస్తిలేనివారికి జీవనాధార ఋణాలు, తక్కావీఋణాలు ఇవ్వటంలేదు. ప్రభుత్వం సహాయ కార్యక్రమముక్రింద ఎక్కువ వధనం వచ్చించాలి.

శ్రీ గోవిందన్ (రామనాథపురం) తమిళంలో మాట్లాడుతూ రామనాథపురం జిల్లాలోకూడా క్షామ పరిస్థితులు ప్రబలంగా వున్నాయన్నారు.

శ్రీ బాలకృష్ణన్ (పుదుకోట) క్షామ సహాయ కార్యక్రమము పిలైనంతవరకు స్వయంగ ప్రభుత్వమే నిర్వహించాలి.

శ్రీ పి. తిమ్మారెడ్డి (కృషికర్లోక్ పార్టీ): రాయలసీమ క్షామంగూర్చి విరివిగా ప్రచారం చేసినందుకు మదరాసు పత్రికలను అభినందిస్తున్నాను నేటికీ క్షామం తగ్గుముఖం పట్టలేదు ప్రభుత్వం తగ్గిం దనుకుంటున్నా ప్రజలుమాత్రం అల్లా భావించకుండా విరోధములు ఇచ్చి తోడ్పడుతున్నారు. రాయలసీమ అభివృద్ధికోసం ప్రభుత్వం పూనుకోవందుకు విమర్శించకతప్పదు ఇంకే రాష్ట్రమైనా ప్రధానమంత్రి ఉరుకులు పరుగులు ఎత్తేవారు. రాయలసీమకొట్టి ఎవరికీ పట్టలేదు. 6 కోట్ల ఖర్చుతో క్షామం నివారణకాదు ప్రభుత్వం పరిశ్రమలను అభివృద్ధిచేసిన రాయలసీమను క్షామమునుండి తప్పించవచ్చును. రాయలసీమలో అనేక ఖనిజములు వున్నాయి. కాని పెట్టుబడి లేదు. పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం కూర్గుమలను అన్వేషించాలి ఒక్క నీటి చుక్క కృష్ణా కాపుంజాకూడా లి అసలే రాయలసీమలో వానలు తక్కువ. చెర్వులను మరమ్మతు చేయించాలి. పిట్నిటికన్న కావలసింది విద్యుచ్ఛక్తి. మంత్రులు వస్తున్నారు పోతున్నారు గాని విద్యుచ్ఛక్తి మాత్రం సప్లయి కావటంలేదు. విద్యుచ్ఛక్తిని సప్లయిచేసిన చిత్తూరుజిల్లాలో నూరుపంతుల క్షామం తీరిపోతుంది. అల్లాగే కడప, కర్నూలు జిల్లాలలో:-కనుక క్షామమును శాశ్వతంగా నివారించుటకు ప్రభుత్వం శ్రద్ధ వహించాలి. లేనిఎడల రాయలసీమ కమ్యూనిస్టుల చేతుల్లోకి పోగలదు.

శ్రీ టి ఎన్. వెంకటసుబ్బారెడ్డి (కాంగ్రెసు-ఘట్టం) రాయలసీమలో క్షామం నివారించుటకు సహాయ్యగంజికేంద్రాలను స్థాపించమని ప్రభుత్వం ఆజ్ఞాపించినమా పరిణామ విధములో అవసరమైనపుడు పని జరుగకుండా ఆలస్యం జరిగడంవల్ల ప్రజల బాధ నివారణ కాలేదన్నారు. క్షామం పంథపించినపుడుమాత్రం యేవో చర్యలు తీసుకొని తరువాత మానివేయడంలో ప్రయోజనం లేదని యారాయలసీమయందు క్షామం తరుచు సంభవిస్తున్నదని శాశ్వతంగా క్షామం నివారణ అయ్యేటందుకు కావలసిన చర్యలను తీసుకోవాలని క్షామనివారణ పనులు యిపుడు మానుకోరాదని చెప్పారు.

శ్రీ సి. వి. పోతుయాజులుగారు పల్లెలు అభివృద్ధి అయితేగాని పట్టణాలుగాని దేశంగాని అభివృద్ధి కాజాలదు. గ్రామాభ్యుదయ స్కీములకు ప్రయోజనకరమైనవి కావు బడ్జెటు తయారుగాలేదు. అధికారాపోరోత్పత్తి స్కీములుకూడా సవ్యంగా సాగలేదు నూతుల పన్నీదీలు పేదవారి చేతుల్లో పోకుండా ముఖ్యవారి చేతుల్లోనో లేక పెద్దల చేతుల్లోను మాత్రమే పోకున్నాయని అన్నారు. సహకార సంఘాలు కూడా పేదవారికి ప్రయోజనకరంగా లేవు.

శ్రీ పంజా కామయ్యగారు కాయలసీమలో వర్షాలులేక కరువు ఏర్పడింది. నీటిపారుదల స్కీములు అమలు జరగటానికి రాయలసీమలో ప్రభుత్వం ప్రయత్నం చేయలేదు. గండికోట ప్రాజెక్టును ప్రభుత్వం దొంతో కాలంగా కోరినమా చెప్పలేదు. ఈ ప్రాజెక్టులను అమలుజరిపితే కార్యరూపంగా క్షామమును నివారించవచ్చును.

చేనేత పారిశ్రామికులకు ప్రస్తుత కూలీ గిట్టుటలేదు. ప్రభుత్వం వారు చేనేతవారికి కావలసిన నంతి నూలు సప్లయిచేసి లక్షీకి అణాలు కూలీ యిస్తే వారికష్టాలు తగ్గగలవు. చేనేత పారిశ్రామికులకు సరాసరిగా మిల్లులనుండి నూలుసప్లయి చేసి సహాయం చేస్తే కలవు తీరటానికి అవకాశం కలుగుతున్నారు.

శ్రీ వెంకటస్వామి రెడ్డిగారు (నెల్లూరు) రాయలసీమలో వారింజతోటలు మాడిపోయినవి. కరువు బాధితులకు సహాయం చేయుటకు కరువు పనులు జరుపుతూను గంజికేంద్రాలను పెట్టియా ప్రభుత్వం శ్రద్ధవహించినది. మృతరగతి రైతులకు జీవనాధార ఋణాలు తక్కావి ఋణాలు యిచ్చియు శిస్తురిమిషను వ్యవసాయానికి కావలసిన ఋణాలిచ్చియు సహాయపడ్డారు. నెల్లూరుజిల్లాలో కొన్ని పెట్టుకాలూకాలలో రాయలసీమలో పరిస్థితులు ఏర్పడిఉన్నవి. ఇక్కడికూడా రాయలసీమలో అమలు పరచిన చర్యలకే అమలుజరిపి కార్యరూపంగా క్షామనివారణకు కృషి చేయాలని విన్నవించారు. వెంకటగిరి కాలూకాలో శిస్తు ఖాయిలు వసూళ్ళను తాత్కాలికంగా ఆపుచేయటానికి ప్రభుత్వం తలపెట్టినదని యీ వసూళ్లను మరో పంటవరకు ఆపుచేయాలని విన్నవించారు.

శ్రీ కోలా సుబ్బారెడ్డి పల్నాడు తాలూకాలో అనేక గ్రామాలు కరువు ప్రాంతమై యున్నపుడు ఒక 10 గ్రామాలు మాత్రమే కరువుప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించడం ఆశ్చర్యకరము. రాష్ట్రంలో ఎక్కడెక్కడ కరువుప్రాంతాలున్నవో విచారించి అట్టిచోట్లలో క్షామనివారణచర్యలు తీసుకోవాలి. పల్నాడుతాలూకాలో నీటిపారుదల సౌకర్యం తగ్గిపోయినది పల్నాడు తాలూకాకు 10 లక్షలు మంజూరు చేస్తే అనేక ఎకరాల భూములు పాసుకోగలదు.

శ్రీ వెంకటయ్య. క్షామనివారణకు ప్రభుత్వం దీర్ఘకాలఅల్పకాలిక ప్రణాళికలు వేసి పనిచేయాలి. పరాయివారికి నీరుఇవ్వకుండనిగాక అనేక కారణాలవల్ల కృష్ణా-పెన్నారు ప్రాజక్టుకు వ్యతిరేకిస్తున్నాను. రాయలసీమలో పెట్టుబడిపెట్టి పరిశ్రమలు స్థాపించేవారెవరూ లేరు. కనుక మైసూరులోవలె ప్రభుత్వం రాయలసీమలో పరిశ్రమలను వృద్ధిచేయాలి. ఈలోగ కుటీర పరిశ్రమలను బాగాఅభివృద్ధిచేయవచ్చును. అందు విద్యుచ్ఛక్తి కావాలి అది ఎప్పుడువస్తుందో తెలియకుండా వుంది. రాయలసీమలో ఆహారం తక్కువగ ఉంది. ఆహారపు పదార్థాలలో స్వయం సమృద్ధిగను అవుటకు మార్గములను అన్వేషించాలి.

అంతిటితో డిప్యూటి స్పీకరు సభను సుధ్యాహ్నం 2.30 గం వరకు వాయిదా వేశారు.

ఫలహారానంతరం

శ్రీ లక్ష్మీనారాయణ రెడ్డిగారు క్షామం ఒక రాయలసీమ మాత్రంలో నేగాక రాష్ట్రంలో అనేక జిల్లాలలో ఉన్నదని ప్రభుత్వం కరువు నివారించాలంటే రాష్ట్రంలో ముఖ్యంగా అధికోత్పత్తికి దోహదం యివ్వాలనిఅన్నారు, అధికోత్పత్తి భాగించుటకు జలధారలు ప్రాజెక్టులు అమలు పరచి నిర్వహించడం అవసరమన్నారు. రాయలసీమలో పశువులు చాలా నష్టమైన పని రైతులు వ్యవసాయం సాగించుటకు పయితం ఎడ్లు లేకపోయినపనని అన్నారు ప్రభుత్వం జీవనాధార ఋణములు తక్కావిఋణాలు అవసరమైన సమయములో యివ్వలేదని చెప్పారు నిరుద్యోగులు జీవనాధారము లేక కృషించుచున్నారని గంజికేంద్రాలలో పయితం వారికి సహాయం యివ్వనందువల్ల వారు తిండికి లేకున్నారని తెలిపారు. అట్టి నిరుద్యోగులు జీవనం గడుపుకొనుటకు కరువు నివారణపనులద్వారా సహాయపడాలని కోరారు

శ్రీ కాపిరెడ్డిగారు గుంటూరు, నెల్లూరు, జిల్లాల మెట్టప్రాంతాలు కూడా క్షామానికి గురిఅయినవని అన్నారు. కాంగ్రెసు ప్రభుత్వంలో కరువు తీరుతుందని ప్రజానీకం ఆశించారు. పందికొండవంటి ప్రాజెక్టులు నిర్వహిస్తే కరువు తీరుతుందని తెలిసికూడా కృష్ణానీరును యేదోవిధంగా యితర స్థలాలకు తీసుకుపోవాలనే దృష్టితో ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని చెప్పారు. శ్రీ పొన్నాడీగారు చెరువులను మరమత్తు చేయుటకు తలపెట్టేదనిచెప్పారు. అయితే పని ఆశించదగినంత మాత్రం జరగడం లేదు. క్షామనివారణ పనులక్రింద పర్చి తాలూకాలో రెండు లోన్లు మాత్రమే చేయడం జరిగింది. ఈ పనులు కూడా తృప్తికరంగా జరగలేదు తక్కావి ఋణాలుకూడా ఉద్యోగులను తృప్తిపరచకపోతేకూడా రైతులకు లభ్యం కావడంలేదు దర్శి తాలూకాలో లక్షరూపాయల జనాభా ఉందని యీ తాలూకాకు ప్రత్యేకింపబడిన 80 వేల రూపాయల జీవనాధార ఋణము ప్రజలకు పంచితే వ్యక్తికి కాలుకు అణాల కంటేరాదన్నారు అందువల్ల తక్కావి ఋణముల మొత్తం ఎక్కువ చేయాలన్నారు

శ్రీ చెట్టినాడురాజా ముత్తయ్యచెట్టియార్ క్షామనివారణ కార్యమునకు ఇండియా ప్రభుత్వం 6 కోట్ల రూపాయలు పగం గ్రాంటుగను పగం ఋణముగను యివ్వవలసినట్లు రాష్ట్రప్రభుత్వం పత్రికి చెయాలని కోరారు.క్షామ నివారణపనులు రాయలసీమలోను,పుదుకోట్ట రామనాథపురంలోను మానివేయకుండా సాగించాలన్నారు సైన్యమువారు నూతులు లోతుచేసేపనికూడా మానకుండా జరగాలని చెప్పారు. పుదుకోట్ట రామనాథపురం ప్రాంతాలకొక అభివృద్ధిబోర్డు బోర్డు నియమించాలని కోరారు.

శ్రీ రామయ్య చౌదరిగారు నూతులలో జలధారములను వృద్ధిచేయడం ముఖ్యమనియు, అపని జరిగితే క్షామం చాలావరకు తీరుతుందని చెప్పారు గుంటూరు జిల్లాలో పల్నాడు వినుకొండ తాలూకాలు క్షామానికి గురియైయున్నవి. ఈ తాలూకాలో నీటికొరత విశేషంగా ఉన్నది. గుంటూరు పట్నంలో కూడా నీరు యేమాత్రం లేదు నీటికొరతను తీర్చుటకు ముఖ్యంగా ప్రభుత్వం సహాయ్యపడాలని కోరారు

మంత్రిగారి జవాబు

శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు సభ్యులు చేసిన విమర్శలకు యీవిధంగా సమాధానం చెప్పారు. క్షామ పరిస్థితులను యేవిధంగా నివారించాలనిందు ప్రాంతీయ అవసరాలను యేరీతిగా తృప్తిపరచ వలసినది సూచించారు బొలకృష్ణన్ గారు సమృద్ధి ప్రాంతాలనుండి పేదప్రాంతాలకు సహాయ్యపడాలని ఒక సూచన చేశారు సంపన్నుల నుండి బీదవారికి ఎంతవరకు సహాయ్యంతీసుకోవచ్చునో అంతవరకే తీసుకోవచ్చునుగాని పూర్తిగ వారి నిపీల్చివేయడం సాధ్యమగాదుంది. రాయలసీమకు యిపుడు క్షామ జ్వరం ఉంది దానికి విద్యుచ్ఛక్తి పరిశ్రమలు ప్రాజెక్టుల నిర్వహణము వంటి మందులిచ్చి బాగుపరిచినపుడే క్షామం పూర్తిగా నివారణ చేయలనీ యాండు వని అన్నారు. రాయలసీమలో 1800 కంజికేంద్రాలనడుపబడినవి. రూ 88లక్షల జీవనభృతి క్రింద పంచిపెట్టబడింది. మొత్తం క్షామనివారణ క్రింద 6 కోట్లు రూపాయలు వ్యయం చేయదలచాము. మంచినీటి సప్లయికి తగుచర్య తీసుకొన్నాము. రాయచోటి తాలూకాలోను మదనపల్లి తాలూకాలోను మంచినీటి కరువు యింకా ఉన్నది. ఆ కొరతను తీర్చుటకు కృషిజరుగుతోంది ప్రైవేటు సంస్థలు కూడా క్షామనివారణ కార్యములలో సహాయ్యపడుచున్నవి.

రాష్ట్రంలో క్షామప్రాంతాలందు 1800 కంజికేంద్రాలు పనిచేస్తున్నవి. వాటిలో దాదాపు 4 నుండి 5 లక్షల ప్రజలకు ఆహారం లభిస్తోంది. ఈ కేంద్రాల నిర్వహణకై యిప్పటివరకు రూ. 91,20,400 మంజూరు చేశాము. క్షామప్రాంతాల పద్దునిమిత్తం మొత్తం రూ 295 లక్షలు కావలసియుండును అందులో రూ 72 74 లక్షలు వరకు రిమిషను క్రింద ఖర్చుకాగలదు. ధూమిశిస్తువందు యే ప్రాంతాలలో రిమిషను యివ్వబడింది ఋణాలు వాయిదా మొత్తాలు వసూళ్లు వాయిదా వేయబడ్డాయి. జీవనాధార ఋణాలక్రింద రూ. 88,82,994 పంచడమైనది. వ్యవసాయానికి ధూములు అభివృద్ధికి ఋణాలు రూ. 1,07,68,000 యివ్వబడింది. రోడ్లపనులు దొరువుల మరమత్తు పనులకు రూ. 88 లక్షలు ఖర్చు చేశాము. పై పద్దులన్నీ కలిపి మొత్తం రూ 6 కోట్లు అవుతుంది. ఇది తిప్పుడు మొత్తమని యేసభ్యుడూ అనరేదు.

కరువుబాధ ఒకచోట ఉంటున్న పుడే కర్నూలు కడప ప్రాంతాలలో యిటీవల వఱదలు సంభవించి కరువు బాధితులకు ప్రభుత్వం సహాయ్య పడవలసివచ్చింది. తెగిపోయిన చెరువులను మరమ్మతు చేయాల్సివచ్చింది.

గుంటూరుజిల్లాలోని పల్నాడు మినహా కొండ వరసరావుపేట తాలూకాలలో క్షామనివారణకు ప్రభుత్వంవారు తగు చర్య తీసుకొన్నారు. ప్రాజెక్టులను నిర్వహిస్తే క్షామం తీర్చవచ్చని సభ్యులు పలువురు అన్నారు. రాయలసీమలో శాశ్వతంగా క్షామనివారించుటకు తుంగభద్ర ప్రాజెక్టు నిర్వహింపబడుచున్నది అదేవిధంగా భవానీ ప్రాజెక్టు కూడా పూనుతోంది. పందికొండ ప్రాజెక్టుగూర్చి కాకు సంపూర్ణ సానుభూతి ఉన్నది. నేను కాబాగా సమయానకు వ్యతిరేకంగా యేమీ చేయలేదు పందికొండ మనగానే కృష్ణా పెన్నారుప్రాజెక్టునుగాని తీసుకోవడం గూర్చి నిర్ణయం చేయవలసినది ఖోస్లా కమిటీదిగాని మన చేతుల్లో లేదు' అందరు ప్రభుత్వముతో సహకరించి ప్రభుత్వం తలపెట్టియున్న కార్యములు సాగునట్లు చూడాలని కోరుతూ ప్రతిపక్షంవారు నోటీసు యిచ్చిన తీర్మానమును ఉపసంహరించుకోవలెనని శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు కోరారు.

శ్రీ వి. వి. రామస్వామిదాస్ గారు తీర్మానప్రతిపాదనను సభవారు తిరస్కరించారు. అపైని క్షామనివారణ పద్దు క్రింద రూ 48,000 గ్రాంటును సభవారు మంజూరు చేశారు.

ఖద్దరు పరిశ్రమ ప్రోత్సాహానికి ప్రత్యేక నిధి

మిల్లుగుడ్డపై గజానికి పైసా పన్ను?

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, జూలై 11: దేశంలో ఖాదీ పరిశ్రమకు ప్రోత్సాహాన్ని ఇచ్చే నిమిత్తం డబ్బును సమకూర్చడానికి భారత ప్రభుత్వం మిల్లుబట్టలమీద గజానికి ఒక దమ్మిడీ చొప్పున పన్ను విధించాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ఈ పన్నువల్ల సాలుకు ఒక కోటి రూపాయలు ఆదాయం రాగలదని, ఈ డబ్బునంతా చేర్చి ఖాదీ అభివృద్ధి నిధి అన్న పేరుతో ఒక నిధిని స్థాపించి, దీనిని ఖాదీ అభివృద్ధి బోర్డుపరం చేయగలదని భావించబడుతున్నది.

ఈ ఖాదీబోర్డువారు ఖాదీ ఉత్పత్తి తగిన పథకాలు అభివృద్ధిచేయడం, ఖాదీ పరిశ్రమలో వ్యక్తులకు శిక్షణ ఇవ్వడం, పేకలు, కార్డులు అభివృద్ధిచేయడం, ఖాదీ పత్రికను ఏర్పాటుచేయడం, కొందలయిన కార్యక్రమాలను పరిశీలించి, సలహా లివ్వడంపనిగావ్యవహరిస్తూవుంటాయి

అల్పపరిశ్రమల పరిశోధన సంఘం

ఈ అల్పపరిశ్రమలకు సంబంధించి జరిగిన పరిశోధనలు ఇంతవరకు జరిగిన పరిశోధనలు, అందువల్ల పెరిగినవిజ్ఞానం, వీటి వన్నింటిని సమాకరించి, భవిష్యత్కార్యక్రమాలకు తగిన పథకాలను తయారుచేయడం కొంచెం పనిగా వుంటుంది. మొత్తంమీద ఈ బోర్డుధ్యేయం దేశంలో ఖాదీఉత్పత్తిని పెంపొందించడం. ఖాదీ పరిశ్రమను అభివృద్ధిలోకి తీసుకు రావడం అనే చెప్పవలసివుంది.

తమిళ్య భారతప్రభుత్వం ప్రభుత్వం ప్రజలకు కొన్నివస్తువులు కుటీర పరిశ్రమల్లోను, అల్ప పరిశ్రమల్లోను తయారైన వస్తువులను తప్పకుండా కొనేటట్లు చూచిగోవడం మంచిదని ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వు ఖాదీపట్లగూడా అనువర్తిస్తుంది.

దేశీయ విద్యావిధానాన్ని విస్తృతం చేయడం వల్ల నేమి, ఇతర పాఠశాలల్లోగూడా చేతి పనులకు ప్రాముఖ్యం ఇస్తూ వున్నందువల్ల నేమి, నూలు వడకుటను, నేతను, ఈ పనులలో నేర్పడం ప్రారంభమైంది. అదీకాక, ఈ నూలు తీయుటకు, ఈ నేతకు తగిన ప్రాముఖ్యం గూడా కల్పించవచ్చు. పైగా ప్రభుత్వోద్యోగులు ఖాదీ ధరించేవిధంగా ప్రోత్సాహం తయారవుతుంది.

ఖాదీ ఉద్యమంలో పని చేస్తున్న అన్ని ముఖ్య వ్యక్తులజాబితాని కలుపుకొని సంప్రదించిన అనంతరం భారత ప్రభుత్వం ఈ ఖాదీబోర్డును ఎట్లా నిర్మించాలో నిర్ణయిస్తుంది.

అల్ప పరిశ్రమలు: కుటీరపరిశ్రమలు

అల్ప పరిశ్రమలను కుటీర పరిశ్రమలను గూడా పునరుజ్జీవింప చేయడం ప్రభుత్వం తన విధానంగా పెట్టుకున్నది. భారతవాణిజ్య, పరిశ్రమల శాఖలో ఒక డిప్యూటీమంత్రి ఈ రెండు రకాలపరిశ్రమలకు బాధ్యత వహిస్తూవుంటారు. ఈ శాఖ కార్యాలయం ఒక డిప్యూటీ కార్యదర్శి, ఒకరో, ఇద్దరో అండర్ సెక్రటరీలు, పిరితో ఏర్పడుతుంది. వీరంతా ఒక సంయుక్త కార్యదర్శి పోలాలో వుండే వ్యక్తిక్రింద పనిచేస్తారు.

కుటీర పరిశ్రమలు

కుటీర పరిశ్రమలకు సంబంధించిన కార్యాలు అంతా రెండు భాగాలుగా నిర్వహింపబడుతూ వుంటుంది. (1) గ్రామపరిశ్రమలు (2) చేతిపనులు; గృహపరిశ్రమలు. ఈ ప్రతి సెక్షన్ ఒక డైరెక్టరు అధీనంలో వుంటుంది. ఈ డైరెక్టరు సహాయంగా కొంతమంది సాంకేతిక ఉద్యోగులు అయిన క్రింద పనిచేస్తూ వుంటారు ఈ వ్యవహారాన్నంతా జాగ్రత్తగా పరిశీలించిన అనంతరం ఈ సాంకేతికులు యెంతమంది ఒక్కొక్క డైరెక్టరు క్రింద వుండాలో నిర్ణయిస్తారు.

అల్పపరిశ్రమలు

అల్పపరిశ్రమల పనికి సంబంధించిన సంకేతరకు, ఒకరికో, ఇద్దరికో అభివృద్ధి ఉద్యోగులను నియమించాలని అనుకుంటున్నారు. వీరికి ఇంజనీరింగు, రసాయన పరిశ్రమల్లో ఏదో పనిచేసే నిపుణులు, కేంద్రపరిశ్రమలశాఖ అభివృద్ధి సెక్షను ఉద్యోగులు సలహాదార్లుగా వుంటారు.

కుటీర పరిశ్రమలు

ప్రస్తుతం వున్న కుటీరపరిశ్రమల బోర్డును ప్రభుత్వం రద్దుచేస్తుంది. దాని స్థానే, దేశంలో యీ కుటీర పరిశ్రమల్లో పనిచేస్తున్న అందరి సహకారాన్ని, సలహా సంప్రదింపులను పొందే నిమిత్తం రెండు కమిటీలను, ఒకదాన్ని గ్రామపరిశ్రమలకు సంబంధించి, రెండోదాన్ని చేతిపనులు, ఇంటి వృత్తులకు సంబంధించి నెలకొల్పుతుంది. ఈ ప్రతి ఒక్క కమిటికి ఒక కార్యవర్గం, అవిరతచు కలుసుకొని వివిధ కార్యక్రమాలను పరిశీలించి, సలహా లివ్వడంపనిగావ్యవహరిస్తూవుంటాయి

అల్పపరిశ్రమల పరిశోధన సంఘం

ఈ అల్పపరిశ్రమలకు సంబంధించి జరిగిన పరిశోధనలు, అందువల్ల పెరిగినవిజ్ఞానం, వీటి వన్నింటిని సమాకరించి, భవిష్యత్కార్యక్రమాలకు తగిన పథకాలను తయారుచేయడం కొంచెం పనిగా వుంటుంది. మొత్తంమీద ఈ బోర్డుధ్యేయం దేశంలో ఖాదీఉత్పత్తిని పెంపొందించడం. ఖాదీ పరిశ్రమను అభివృద్ధిలోకి తీసుకు రావడం అనే చెప్పవలసివుంది.

తమిళ్య భారతప్రభుత్వం ప్రభుత్వం ప్రజలకు కొన్నివస్తువులు కుటీర పరిశ్రమల్లోను, అల్ప పరిశ్రమల్లోను తయారైన వస్తువులను తప్పకుండా కొనేటట్లు చూచిగోవడం మంచిదని ఉత్తర్వులు జారీచేసింది. ఈ ఉత్తర్వు ఖాదీపట్లగూడా అనువర్తిస్తుంది.

అల్పపరిశ్రమల్లో శిక్షణ

కుటీర పరిశ్రమల్లోను, అల్ప పరిశ్రమల్లో శిక్షణ అభివృద్ధిచ్చే ఏర్పాటును గూర్చిన కార్యక్రమం అంతా కేంద్ర కార్మికశాఖ రీసెటిల్ మెంటు, డీఎంప్లాయ్‌మెంటు డైరెక్టరేట్ల పనకారంతోటి తయారు చేయబడతవి. ఇందుకుగాను ప్రభుత్వం తాలూకు ఇతరశాఖలసహాయం గూడా గ్రహించబడుతుంది. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వాల కార్యక్రమాలతోను,ఇతర వ్యవస్థల కార్యక్రమాలతోను అనుసంధించబడుతుంది.

కొన్నికొన్ని గ్రామపరిశ్రమలకు సంబంధించిన కార్యక్రమాలు దాదాపుగా అప్పటికే తయారయినాయి. నూలు గానుగపట్టడం, తోళ్లపరిశ్రమ, విద్యుం దంపటం, జంపకాలు తయారుచేయడం తాటిచెట్లం, తేనెటీగల పెంపకం, మొదలైన పరిశ్రమలకు సంబంధించిన కార్యక్రమాలు తయారయి వున్నాయి. అద్దకం పరిశ్రమ విషయమైన విధానం ప్రస్తుతం పరిశీలనలో వుంది.

వర్కింగు పార్టీలు

మొన్న ఢిల్లీలో జరిగిన రాష్ట్రాభివృద్ధిశాఖల డైరెక్టర్ల సమావేశంలో ఆయాపరిశ్రమలతో సంబంధించివున్న రాష్ట్రాల ప్రతినిధులను పేరుకొని, వర్కింగుపార్టీలను ఏర్పాటుచేసి, తక్కింద పరిశ్రమల అభివృద్ధికి గాను విస్తృతప్రణాళికలు తయారు చేయాలని నిశ్చయింపబడింది. 1. ఉన్ని, 2. ఉన్నిదుప

కర్నూలు జిల్లాలో విపరీత పశునష్టం

తుపాను బీభత్సం వివరాల గురించి కలెక్టరు ప్రకటన

కర్నూలు, జూలై 9 కర్నూలు జిల్లా కలెక్టరు పి. వి. మాధవరావుగారు పత్రికావిలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత మే నెలలో సంభవించిన తుపానువల్ల సుమారు 60,000 గొర్రెలు, 9600 ఆవులు, 224 ఎద్దులు, 620 బర్రెలు, 134 దున్నపోతులు, 75,526 మేకలు, 94 పుంజులు, 1316 పెట్టకోళ్లు, 58 పందులు, చనిపోయినవనియు, 21 పి. డబ్లు. డి. శాఖకు చెందినవి 21 అని మొత్తం సుమారు 15 లక్షలుండవచ్చునని తెలియజేశారు.

సామాజికప్రాజెక్టుల విషయమై ముచ్చటించుచు కర్నూలు - కడప కాల్వక్రింద 96 గ్రామాలకి వర్తించవలసిన మొట్టమొదట అనుకొన్నప్పటికి యిప్పుడు ప్రభుత్వం దీనిని 126 గ్రామాలకు వర్తించునట్లు చేయవలెనని తీర్మానించుకున్నారని యిదికర్నూలు, పంచాల, నందికొట్కూరు, కోయిలకుంట, శిరువెళ్ల తాలూకాల ప్రాంత గ్రామాలకి వర్తించునని ఒక డిప్యూటి తహశీల్దారు, 10 సర్వేయర్లు, కావలసిన సమాచారమును సేకరించుటకై పనిచేయుచున్నారని చెప్పారు. వీటిని తనిఖీ చేయుటకై సామాజిక ప్రాజెక్టుల అర్గనైజరుగా రను టి. యస్. రామచంద్రన్ ఐ. సి. ఎస్. గారు కర్నూలుకు వచ్చియుండిరని తెలియజేశారు.

వర్షం కోసం రైతుల నిరీక్షణ

కోలారిస్థితి విషయమై తెలుపుచు గత మే నెలలో తుపానప్పుడు వర్షములు పడిన తరువాత కొంతి వర్షము పడిన బిందు వ్యవసాయదార్లు సేద్యపు పనులు చేసుకొని వర్షముకొరకై యీ దినం వరకు యెదురుజూచుచున్నారని అయితే యింతవర్షపు చుక్కపడలేదని జిల్లాప్రజలందరు వర్షముకొరకై ప్రార్థనలు జరుపుచున్నారని కలెక్టరుగారు అన్నారు. (స్వ. వి.)

కర్నూలులో పాలధర పడి రూపాయి చొప్పున అమ్మవలెనని కలెక్టరు ఉత్తర్వు

కర్నూలు, జూలై 10. కర్నూలు జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. మాధవరావుగారు మొన్న పత్రికావిలేఖరుల సమావేశములో మాట్లాడుతూ కర్నూలు కో-ఆపరేటివు మిల్కు సప్లయి సొసైటివారిని పాలు ముదరాపు పడి ఒకరూపాయివంతున విక్రయించవలసినదని తాను ఉత్తరవు చేసినట్లు తెలిపిరి. కర్నూలు పట్టణములో పాలధర యెక్కువ నున్నదని కలెక్టరుగారితో సుమారు రెండు సంవత్సరములుగా పత్రికావిలేఖరులు గావించిన ఆందోళన ఫలితంగా యీ చర్య తీసుకొనగలిగారు. యీ పట్టణములో 82 ఔన్సులపాలు శేరు 0-11-0 వంతున కో-ఆపరేటివ్ సొసైటివారు విక్రయించుచున్నారు.

చీరాలలో బీదలకు అన్నవస్త్రదానము

చీరాల జూలై 7. శ్రీయుత తడవర్తి కాశీవిశ్వేశ్వరధామ శ్రేష్ఠిగారు తనివోయిన సందర్భమున, 14 వ రోజు వారి పోడరుడు తడవర్తి వెంచుపున్నయ్య శ్రేష్ఠిగారు, వారి కుమార్లు వెంకటస్వామి, బసవయ్య, సుబ్బారాయుడుగార్లు బీదలకు అన్నవస్త్రదానములు చేశారు. (స్వ వి)

కోటప్పకొండవద్ద 50 మంది జూదరుల అరెస్టు

తలా 5/- లజరిమానా

నర్సరావుపేట, జూలై 9 ఈ నెల 8 వ తేదీన కోటప్పకొండవద్ద చీట్ల పేక ఆడుతున్న 50 మందిని పోలీసువారు అరెస్టుచేసి కేసు పెట్టగా స్థానిక శెంచి మేజిస్ట్రేటువారు జూదరులకు తలా 5/- లు జరిమానా వేశారు

చిత్తూరు జిల్లాలో హరిజనులపై అక్రమాలు

మద్రాసు రాష్ట్ర శాసన సభా సభ్యుడు శృంగారంగారిలా వ్రాస్తున్నారు చిత్తూరు జిల్లాలో జమీందారీ ప్రదేశాలలో హరిజనులు దున్నుకొంటున్న భూములిని లాగుకోవడానికి చాలామంది ధనికులు ప్రయత్నిస్తున్నారు. ఎదురు తిరిగిన వారిపై అక్రమమైన కేసులు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారు ఇది చాల అక్రమం. ఈలాంటి సంఘటనలను హరిజనులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పుడు ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని కోరుచున్నాను.

రాజఘాట్‌లో గాంధి జయంతి ఉత్సవాలు

న్యూఢిల్లీ, జూలై 11. ఈరోజు రాజఘాట్‌లో గాంధీజీ 84 వ జయంతి ఉత్సవాలు ప్రారంభమైనాయి. ఈ ఉత్సవాలు 84 రోజులపాటు అనగా అక్టోబరు 2 వ తేదీవరకు జరుగుతాయి

హోంశాఖామంత్రి డా॥ కట్జూగారు ఈ ఉత్సవాలను ప్రారంభిస్తూ, గాంధిమహాత్ముని సుగుణగుణాలను ప్రశంసించారు.

ధరల పెరుగుదల నిరోధానికి చర్య

అనంతపురం జిల్లాలో సంచార ధాన్యాగారం

అనంతపురం, జూలై 10. జిల్లాలో యే ప్రాంతంలోనైనా ధరలు పెరిగితే నిరోధించడానికిగాను లారీలలో ధాన్యం పంపి, ఊరూరా త్రిప్పి అమ్ముటకుగాను అవసరమైతే బిల్ సప్లయిస్ మోటారువాను పంపుతామని, రాష్ట్ర ప్రభుత్వంవారు జిల్లా కలెక్టరుగారికి వర్తమానం పంపారు ఊరూరా లారీ త్రిప్పడానికి అయ్యే ఖర్చు, ధాన్యం విత్రయించే సుమారు తేలిం ప్రభుత్వంవారే భరిస్తారు.

గుడ్లవల్లేరు

గుడ్లవల్లేరు కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు అడుసుమిల్లి సుబ్బారావుగారిలా ప్రకటిస్తున్నారు.

"ఈ ప్రాంతంలో ప్రభుత్వ ఎకౌంట్లు మే 31వ తేదీ లోపుగా వేసినూటికి 99 వంతులు ధాన్యం కొనివేశారు. బోనసుతోసం ఆశపడి రైతులు గూడా తమవద్దనున్న ధాన్యం యీరోజుల్లో అమ్ముకున్నారు.

ధాన్యం నిల్వ తిక్కువగాఉన్న ఆసరా చూచుకుని, వర్తకులు బస్తా 28 రూ.లు చొప్పున పోటీలు పడి కొంటున్నారు యెక్కడన్నా ఉన్న కొద్దిధాన్యం అయిపోతున్నది. కాని ప్రభుత్వం లోగడ నేకరించిన ధాన్యం తొత్తింపట రాగానే భర్తీచేయాలనే షరతుమీద 4 వ వంతు మార్కెట్‌లో అమ్ముటకు అనుమతి యివ్వాలి. ఈ విషయం మేము కృష్ణాజిల్లా కలెక్టరుగారికి చెప్పాము. గాని, సత్వర మే చర్య తీసుకొనుటకు ఆయన సుముఖత చూపలేదు. మార్కెట్ ధరలు రోజురోజూ పెరుగుతున్నవి. వెంటనే చర్య తీసుకొనకపోతే పరిస్థితి విషమించగలదు.

భీమవరంలో బస్తా 28/-లు

భీమవరం, జూలై 12: ఇక్కడ ధాన్యం ధర బాగా పెరుగుతోంది. కంట్రోలున్నప్పుడు 16-8-0 కు అమ్మిన ధాన్యం బస్తా, నిన్నటినుంచీ భీమవరం స్టేషన్‌కు చేర్చేపద్దతిని 28 రూ లకు కొంటున్నారు. మద్రాసు నుంచి బియ్యం వ్యాపారస్థులు కమీషన్ ఏజెంట్లువచ్చి అయినకొడికి కొని వేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోకపోతే ధాన్యంధర విపరీతంగా పెరగవచ్చునిభయపడుతున్నారు. చౌకధాన్యం దుకాణాలు తెరవడం అవసరమనిపిస్తోంది.

భూపతిరాజు సుబ్బతాతరాజు ఎం ఎల్. ఎ. గారు, ధాన్యంధర విపరీతంగా పెరుగుతుందని, సత్వర మే ప్రభుత్వం చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. (స్వ. వి.)

కోలారుగనుల ఆస్పత్రిలో జాతి విచక్షణబోర్డు

మైసూరు ముఖ్య మంత్రి సూచనపై తొలగింపు

బెంగుళూరు, జూలై 11. కోలారు బంగారు గనుల ఆస్పత్రిలో చాలా కాలంగా 'మందులిచ్చేగది తెల్లవారు' అని ఒకబోట ఒకబోర్డు వుంది ముఖ్య మంత్రి హనుమంతయ్యగారు ఇవ్వాళ్ళ యీ ఆస్పత్రికి అకస్మాత్తుగా వెళ్ళి చూశారు.

అంతకుముందు ముఖ్య మంత్రితో ప్రసంగించినవారు ఈ ఆస్పత్రిలో జాతి విచక్షణ చూపుతున్నారని చెప్పారు.

ఆస్పత్రిని చూశాక ముఖ్య మంత్రి జాతివిచక్షణ విషయమై తాము కనుగొన్నామనీ, ఆరోపణలకు ఆధారం లేదనీ అన్నారు. అక్కడవున్న బోర్డును తొలగించవలసిందిగా తాము డాక్టరుకు చెప్పామనికూడా ముఖ్య మంత్రి అన్నారు.

లెవీపద్ధతి పరిశీలనకు సంఘ నియామకం

బెంగుళూరు, జూలై 11: మైసూరు ప్రభుత్వం ప్రస్తుత నిర్బంధ ధాన్యసేకరణ స్థానే లెవీ పద్ధతి అమలుజరపదలచిన విషయం తెలిసిందే ఇది ఎట్లా జరపాలో పరిశీలించేందుకు నేడొక అధికార సంఘాన్ని నియమించింది. ఈ సంఘానికి వ్యవసాయ మంత్రి సిద్ధవీరప్ప అధ్యక్షుడు.

తిరుపతికి తిరుమలరావుగారి రాక

తిరుపతి, జూలై 10. కేంద్రప్రభుత్వ ఆహారశాఖ మాజీ డిప్యూటీ మంత్రి మొసలికంటి తిరుమలరావుగారు, ఈ వేళ యిక్కడికి వచ్చి, వెంటనే తిరుమలకు వెళ్లారు.

పత్రికా విలేఖరులతో యిష్టాగోష్టి సందర్భంలో, రాజాజీ ఆహారధాన్యాలపై కంట్రోలు రద్దుచేయడం చాలా మంచిపని అని తిరుమలరావుగారన్నారు. ఇలాగే అక్టోబరు దాకా సెట్టుకొని పోగలిగామంటే ఆ తరువాతి యిబ్బందిని యేమాత్రము ఉండదని రావుగారన్నారు.

రాజాజీ, ప్రజలలో రాజకీయ నైతిక నైతికత్వాన్ని పునరుద్దీపన చేయగలగారని, అధికారులు తమ బాధ్యతలను గుర్తించి ప్రవర్తించేట్లు రాజాజీ చేశారనిపిటి ఫలితాలు అప్పుడే కన్పిస్తున్నవని రావుగారు అన్నారు.

ఆంధ్రరాష్ట్ర ఉద్యమం

భీమవరంలో సోషలిస్టుల ప్రదర్శనం

భీమవరం, జూలై 10. పర్వతపురం తాలూకాకు చెందిన సుమారు పన్నెండు మంది సోషలిస్టు కార్యకర్తలు, నిన్న భీమవరం వీధులగుండా పెద్ద ఊరేగింపు ప్రదర్శన జరిపారు. స్వామి సీతారాం ఉపవాసదీక్ష సాగించిప్రదేశమే తమ ప్రథమ సత్యాగ్రహ కేంద్రంగా వీరు ఎంచుకొన్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా సోషలిస్టు పార్టీ కార్యదర్శి ఈరంకి నారాయణమూర్తిగారు యీ ప్రదర్శనానికి నాయకత్వం వహించి నడిపారు. స్వామిజీ ఉద్యమంపట్ల క్రమంగా ప్రజలు ఉత్సాహం చూపుతున్నారనుటకు యిది దృష్టాంతమనవచ్చు పతివాది అప్పలస్వామి, ఉండిమట్టల చెంకన్న, అల్లం రంగనాయకులు, గేదెల ముత్యాలు, అడ్డాల గోపాలస్వామిగారలు ఇయ్యాళ్ళు నారాయణమూర్తిగారి నాయకత్వాన ప్రభుత్వ కార్యాలయాలనుందు పికెటింగ్ చేశారు.

ఆంధ్రరాష్ట్ర సాధనకు అఖిలపక్ష సమావేశం

ఆంధ్రయువజన ఫెడరేషన్ కార్యవర్గ తీర్మానం

విజయవాడ జూలై 10. ఆంధ్రయువజన ఫెడరేషన్ కార్యనిర్వాహక వర్గంవారు, జూన్, 28, 29 తేదీలలో సంఘాధ్యక్షులను యస్. వి వరసయ్యగారి అధ్యక్షతన పొరంకి గ్రామంలో సమావేశమై "సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి ఆంధ్రలోని వివిధపక్షాలను సమైక్య పరచాలనే కృషిని అభినందిస్తూ యీకృషికి సంపూర్ణ సహకార మివ్వవలసిందిగా యువజనులకు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

రాయలసీమ క్షామనివారణ మండుల రూపంలో సహాయంచేసిన అంతిర్జాతీయ యువజన సమాఖ్యకు కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానించారు.

విజయవాడ వ్యాయామ కళాశాలకు ఆర్థికసహాయం చేయవలసిందిగా యువకులకు విజ్ఞప్తిచేశారు.

రాయలసీమలో క్షామబాధకుతోడు అంటువ్యాధులు ప్రబలంగా ఉన్నవని ప్రభుత్వం తక్షణం చర్యలు కొనివ్యాధుల నివారణకు కృషి చేయాలని కోరారు.

కృష్ణా పశ్చిమ గోదావరిజిల్లాలలో హైస్కూలు భవనముల నిర్మిత్తము, విద్యార్థులనుండి బలవంతముగా విరాళములు వసూలు చేయుచున్నట్లు తెలిసివచ్చినదని, యిలాంటి బలాత్కార విరాళముల వసూళ్ళను విరమించిన, లోగడ వసూలుచేసిన విరాళములను వాపసు చేయాల్సిందిగా, ఆయా హైస్కూళ్ల అధికారులను కోరుతూ తీర్మానించారు.

బందరు జాతీయ కళాశాల పారిశ్రామిక విద్యాసంస్థను మూసివేసినందుకు నిరసన తెలుపుతూ, యథాపూర్వం యీవిద్యాసంస్థను తెరచి, కోర్సులను నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవము : యాత్రికులకు హెచ్చరిక

బళ్లారి, జూలై 10. "మంత్రాలయం, తుంగభద్రలవద్ద ఆగస్టు నెల 6 వ తేదీ నుంచి 12 వ తేదీవరకు జరుగనున్న రాఘవేంద్రస్వామి ఆరాధన, రథోత్సవములకు వెళ్ళదలచుకొను యాత్రికులంతా, కలరా ఇంజక్షన్లు పుచ్చుకొన్నట్లు, హెల్త్ ఇన్‌స్పెక్టరు, సానిటరీ ఇన్‌స్పెక్టరు లేదా హెల్త్‌ఫీసరు వద్దనుంచి, సర్టిఫికేట్‌లు సంపాదించుకొని బయలుదేరాలి" అని బళ్లారిజిల్లా హెల్త్‌ఫీసరు యం. వరసింహం గారు హెచ్చరిస్తున్నారు.

బెంగుళూరులో జట్కా-కారు సంఘర్షణ

ఒకనిమరణం. కారు డ్రయివరు అరెస్టు, జామీనుపై విడుదల

బెంగుళూరు, జూలై 11 కంటోన్మెంటులో గత రాత్రి ఒక కారు-జట్కా గుద్దుకొన్నాయి. పర్యవసానంగా జట్కాలోని ఒకప్రయాణీకుడు బాగా గాయపడి, దరిమిలాను ఆస్పత్రిలో చనిపోయాడు. కారు డ్రయివు చేస్తున్న పందెపు గుర్రాల కోతు ఎఫ్ కె. బ్లాక్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకొన్నారు నేడు ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటుఎదుట హాజరుపరచగా వాడు రూ. 2000/- జామీనుపై అతనిని విడుదల చేశారు.

సామాన్య ప్రజలతో సంపర్కం

డా॥ పట్టాభిగారి ఉద్బోధ

వాగపూర్, జూలై 11. మధ్య ప్రదేశ్ గవర్నరు డా॥ పట్టాభిసీతారామయ్యగారు ఈ వేళ యిక్కడి రేడియోలో ప్రసంగిస్తూ, ప్రతి రాష్ట్ర రాజధాని జాతీయ సంస్కృతికి ఒక ఉపకేంద్రంగా వుండాలనీ, రాష్ట్రంలోని సామాన్య ప్రజానికంతో సన్నిహిత సంపర్కం ఏర్పరుచుకొని వారి ఆధిపత్యాలను ఉపశమింపజేయడానికి సాధ్యమైనంతవరకు కృషి చేయగలమనీ అన్నారు.

3 వ తరగతి ప్రయాణీకులకు సౌకర్యాలు

స్వామీ సీతారాం అభ్యర్థన

భీమవరం, జూలై 9. రైళ్లలో 3 వ తరగతి ప్రయాణీకుల యిబ్బందులను గురించి, స్వామి సీతారాం యిచ్చిన ప్రార్థనపత్రంలో ప్రస్తావించారు

"రైలు ప్రయాణీకులలో అత్యధిక సంఖ్యాకులు 3 వ తరగతి ప్రయాణీకులు రైల్వేశాఖవల్ల లభించే ఆదాయం ఎక్కువభాగం 3 వ తరగతి ప్రయాణీకు లిస్తున్నదే. అయినా 3 వ తరగతి ప్రయాణీకులకు యే సౌకర్యాలు కల్పించకపోవడం దురదృష్టం. రైల్వే అధికారులు, 3 వ తరగతి ప్రయాణీకుల యెడ తిన్నగా ప్రవర్తించరు రైలు పెట్టెలలో స్థలం తగినంత ఉండదు. ఉన్న కొద్ది స్థలంలోనూ కూర్చోవలసిన వారికంటే, 2 మూడు రెట్లు మంది కూర్చుంటారు. పెట్టెలలోని ప్రయాణీకులు గుంపులు గుంపులుగా తోసుకొనిపోయి, యిరుకాటంగా ఊపిరి పీల్చుకోవడానికి గూడా అవకాశం లేనంతగా, అలాగే నిబ్బనిబ్బని ప్రయాణం చేయాల్సివస్తున్నది.

దేశంలో స్వరాజ్య ప్రభుత్వం యేర్పడి 6 సం॥ రాలైనా, 3 వ తరగతి ప్రయాణీకులస్థితి యేమాత్రమూ బాగుపడకపోయి ఇంకా యెంతకాలం పరిస్థితి యిలా ఉంటుందో తెలియదు యీ లోగా అధికారులు యీ దిగువ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

స్టేషన్లలో ప్లాటుఫారములు చాలా పొడుగుగా ఉంటేట్లు చేయాలి: ఫుట్‌బోర్డుల మీదనుంచి తేలికగా ఎక్కుటకు దిగుటకు వీలుగా, ప్లాటుఫారములు ఎత్తుగా ఉండాలి.

మరుగుదొడ్లలో స్థలం యిప్పటికన్న కొంచెం విశాలంచేసి, ఎడతెగకుండా నీరు పస్లయిఅయ్యేట్లు చూడాలి. ప్రతి జంక్షన్‌లోనూ, దొడ్లను పరిశుభ్రం చేయించాలి.

ప్రతి పెట్టెలోనూ, మంచినీటి సదుపాయం — కనీసం వేసవికాలంలోనైనా-యేర్పాటు చేయాలి. ఈ సదుపాయాలు చేయడానికి, విశాలమైన నుంచి సామాన్లు దిగుమతి కావలసిన అవసరంలేదు. ఆ పెట్టే డబ్బు ఖర్చు చేయాల్సిన పన్నిలేదు.

రవాణాశాఖా మంత్రులు, రైల్వే బోర్డువారు, పార్లమెంటుసభ్యులు యీ విషయంలో గమనించి, 3 వ తరగతి ప్రయాణీకులకు, వెంటనే సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నాను (స్వ. వి)

అనంతపురం జిల్లాలో ముంగారు పంటలు

వానలు లేనందున ఎండిపోతున్నవట

అనంతపురం, జూలై 11: ఈ జిల్లాలో సుమారు నెలరోజులక్రితం వేయబడిన ముంగారుపంటలు వర్షాలు లేనికారణంగా ఎండిపోతున్నవి. దీనికి తోడు పసుగ్రాసం కొరత తీవ్రంగా ఉంది. వ్యవసాయకూలీలు పనిలేక అల్లాడుతున్నారు. మొత్తంమీద జిల్లా అంతటా పరిస్థితులు మేనెలలో లాగే దుర్భరంగా ఉన్నవని, జిల్లా రాయలసీమ క్షామబాధిత సహాయసంఘ కార్యదర్శి తెలుపుతున్నారు.

కూలిజనానికి పని కల్పించేందుకు క్షామనివారణ పనులు కల్పించడం అవసరమని యీయన కోరుతున్నారు.

కంభం తాలూకాలో పశువుల పుల్లరి

రద్దుచేయాలని విజ్ఞప్తి

కంభం, జూలై 10: మేనెలలో విపరీత వర్షాలవల్ల, వరదదెబ్బకు గురియైన కంభంతాలూకాను, వరదబాధిత ప్రాంతంగా ప్రకటించి, యీ సంవత్సరం, పశువులపుల్లరి పనులు పూర్తిగా రద్దు చేయాలని, పశుగ్రాసమునకు పర్మిట్లు మాగాణి భూములకు మాఫీగా యెరువు పర్మిట్లు యిప్పించాలని కంభంతాలూకా కృషికార్ లోక్‌పార్టీ కార్యకర్త చేగిరెడ్డి యీశ్వరరెడ్డిగారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

గత రెండుమూడు సంవత్సరాలుగ పంటలు లేనందున, యీ సంవత్సరం సంభవించిన క్షామమువల్ల గైతాంగం చితికిపోయి ఉన్నదని, వ్యవసాయము సాగించేందుకు పశువులు, యెరువులు, మొదలగువాటికి అవసరమైన పెట్టుబడి లేక యుమయాతన పడుతున్నారని ప్రభుత్వం యీ కష్టకాలంలో ఆదుకోవాలని యీయన కోరుతున్నారు.

ఆంధ్ర దేశం భూదాన యజ్ఞం

కార్యక్రమ నిర్వహణకు అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

విజయవాడ, జూలై 10. ఆంధ్ర దేశంలో 'భూదాన యజ్ఞ' కార్యక్రమాన్ని కొనసాగించేందుకు, క్రితం ఆదివారం కొమరవోలు గాంధి ఆశ్రమంలో సభజరిపి, ఎన్నికైన సుబ్రమణ్యంగారు కన్వీనరుగాను, మరి ముగ్గురు సభ్యులుగాను ఒక అడ్‌హాక్ కమిటీ యేర్పాటు చేయబడింది వాటి సభకు సేవాసమితి కార్యదర్శి శంకరరావు దేవ్ అధ్యక్షత వహించారు.

ఆర్థికసంఘంతో సమాలోచనలు

శాసనసభ్యుల సన్నాహం

హైదరాబాద్, జూలై 11. భారత ఫినాన్స్ కమీషన్ 17 వ ఇక్కడికి వచ్చినప్పుడు హైదరాబాదు శాసనసభలోని అన్నిపక్షాల సభ్యులతో కూడిన ఒక ప్రతినిధివర్గంవారిని కలుసుకొని సంప్రదించబోతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది.

పి. డి. ఎఫ్. నాయకుడు వి. డి దేశపాండే ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తమపార్టీ, ఫినాన్సు కమీషనుతో, భారతప్రభుత్వం హైదరాబాదుకు సహాయం చేయడంలో చాలా అన్యాయం చేసిందని చెపుతుందన్నారు. ఈ రాష్ట్రానికి కేంద్రం సాలుకు 6 కోట్లు సహాయంగా ఇవ్వాలనీ, అట్లా చేస్తే రాష్ట్రబడ్జెట్‌లోటు భర్తీకావడమే కాకుండా ప్రుశోభివృద్ధి కార్యాలకు పెద్ద మొత్తాలు వుంటాయన్నారు ఆహార సబ్సిడీల పునర్దుద్ధరణ విషయంలో హైదరాబాదు ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని తగినంతగా ఒత్తిడి చేయలేకపోయిందనీ, తిరువాన్కూరు కొచ్చిన్ సమాఖ్య ప్రభుత్వం ఆ విషయంలో జయప్రదంగా వ్యవహరించిందనీ అన్నారు.

హైదరాబాదు దక్కన్ వాణిజ్య మండలికూడా ఫినాన్సు కమీషనుకు సమర్పించడానికి ఒక వివరమైన విజ్ఞాపిక తయారుచేస్తున్నది (స్వ వి.)

ఆరోగ్య వస్తు ప్రదర్శనాలయం

హైదరాబాదు, జూలై 9: బాగ ఆమ్‌లోని వీరారు రాకుమారుని ట్రోఫీ హాలులో నెలకొల్పిన ఆరోగ్య వస్తు ప్రదర్శనాలయానికి హైదరాబాదు ప్రభుత్వ సలహాదారు ఎం. కె. విల్లోడీ నేడు ప్రారంభోత్సవం జరిపారు. ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు ఈ ఆరోగ్య వస్తు ప్రదర్శనాలయం ప్రపంచంలోని ఉత్తమ ఆరోగ్య ప్రదర్శనాలయాలలో ఒకటని భారత ప్రభుత్వ ఆరోగ్యశాఖ డైరెక్టర్ జనరల్ ప్రశంసించారని అన్నారు. స్త్రీలు, పిల్లలు, విద్యార్థులు ఇక్కడికివచ్చి చూసి, ఆరోగ్య జ్ఞానం ఆర్జించేందుకు ప్రోత్సహించాలనీ, అందుకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయటం మంచిదనీ విల్లోడీ సూచించారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, విల్లోడీ సూచనను ఆరోగ్య మంత్రి గమనించి తన చర్య తీసుకోగలరని భావిస్తామన్నారు.

ఆరోగ్య మంత్రి శ్రీ లాల్ చంద్ గాంధి ఆరోగ్య విజ్ఞాన వ్యాప్తిలో ఇట్టి ప్రదర్శనాల ప్రాధాన్యం వివరించి, 1948 లో ఈ రాష్ట్రంలో ఏర్పాటుచేసిన ఆరోగ్య విద్యా కేంద్రం చేసిన పనిని ప్రశంసించారు.

ఇక్కడ ఆరోగ్య ప్రచార ఫిల్మ్‌ల ప్రదర్శనకు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. వైద్య, ఆరోగ్య శాఖల ఇన్‌స్పెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ కొల్నల్ యస్. ఎల్. భాటియా వందనాలతో కార్యక్రమం ముగిసింది.

ఉప ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులు

శాసన సభకు జరగనున్న 6 ఉప ఎన్నికలకు ప్రదేశ్ కాంగ్రెస్‌వారు ఇంతవరకూ 4 రు అభ్యర్థులను నిర్ణయించారు. 5 వ వారిని త్వరలో నిర్ణయిస్తారు. ఇప్పటికే జరిగిన నిర్ణయాన్ని బట్టి ఈదిగువ వారు ఆయా స్థానాలకు పోటీచేస్తారు. పర్తూర్ జనులాపురం కేశవరావుగారు - వరదన్న పేట, బి. కేశవరెడ్డిగారు - హనుమకొండ, కొంచవర్లి వెంకట రామారావుగారు - పెదనుస్సగాల, జి. శౌరిరెడ్డిగారు - హుజూర్ నగరం.

ఉపఎన్నికకు సోషలిస్టు అభ్యర్థి

హైదరాబాదు, జూలై 11: రాష్ట్ర శాసన సభకు జరగనున్న 6 ఉప ఎన్నికలలో ఒక్కదానికి మాత్రమే అభ్యర్థిని నిలపడానికి సోషలిస్టు పార్టీవారు నిర్ణయించారు. చుండి జగన్నాథంగారిని ఈ అభ్యర్థిగా నిర్ణయించారు.

డిటిన్యూల నిరాహారదీక్ష

7 వ తేదీనుంచి మరి 37 గురు ప్రారంభించారు

హైదరాబాదు, జూలై 11: వరంగల్లు జైలులోని మరి 37 గురు డిటెన్యూలు 7 వ తేదీనుంచీ నిరాహారం ప్రారంభించినట్లు అధికారవర్గాలు తెలిసింది.

12 మంది ఆహార సత్యాగ్రహుల అరెస్టు

నేడు ఆహార సత్యాగ్రహుల 15 వ జట్టు తాలూకు 12 మందిని అరెస్టు చేశారు.

అమెరికాలో కొత్త భారత రాయబారి

న్యూఢిల్లీ, జూలై 12: ప్లానింగ్ కమిషన్ సభ్యుడు జి ఎల్. మెహతాగారిని అమెరికాలో భారత రాయబారిగా నియమించట మయినదని విదేశాంగ కార్యాలయం నేడు ప్రకటించింది. ఈయన సెప్టెంబర్‌లో పదవిని స్వీకరిస్తారు

మెహతాగారు భారత టారిఫ్ కమిషన్ అధ్యక్షుడుగా కూడా పని చేశారు.

మదనపల్లి తాలూకాలో కలరా ఉధృతం

తాలూకా కాంగ్రెసు కార్యదర్శి విజ్ఞప్తి

మదనపల్లె, జూలై 10: మదనపల్లె తాలూకాలో కలరా పరిస్థితిగురించి, తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీయుత బి. కె. రామారావుగారు యిలా తెలుపుతున్నారు.

"మదనపల్లె తాలూకాలో పంచాల మర్రి బురకాయలకోట, పులికల్లు, కొత్తకోట, కావలివారిపల్లె పెద్దతిప్పసముద్రము, బోర్లపల్లె, కొండయ్యగారిపల్లె తేనీగలిపాండ్లపల్లి, నిమ్మనపల్లె, బళినికొండ, కట్టుబావి, పెంచుపాడు, కేంపల్లె మొదలగు ప్రాంతాలలో కలరావ్యాధి వ్యాపిస్తూయున్నది. పంచాలమర్రిలో ఇదివరకు 5 గురికి సోకి ఒకరు మరణించారు. బురకాయకోటలో 11 మందికి సోకి, 5 గురు మరణించారు. మదనపల్లెలో 19 మందికిసోకి 10 మంది మరణించారు.

కలరావ్యాధి ముఖ్యముగా పేద ప్రజానీకములోనే జాస్తిగాయున్నది. వీరు దేవదారులకు, శ్రీగంధపు ఆకు, గడ్డదిమసులు మొదలగునవి తినడము వలన పరిణామైన ఆహారములేక యీలా అంటువ్యాధులకు గురియౌతున్నారు. డాక్టర్లుకూడా యీ వ్యాధిలో ముఖ్యముగా డయేరియా ఎక్కువగా కనపడుతున్నదని అభిప్రాయ పడుతున్నారు. అందుచే ఆ ప్రాంతాలలో కూలిజనాన్ని మరియొక ప్రాంతానికి రానివ్వకపోవడమే కూలీల అవస్థ దుర్భరంగా ఉన్నది. యీ వ్యాధిసోకిన ప్రాంతాలకు ప్రభుత్వమువారు తిదిరి క్షామనివారణ సంఘములు వెంటనే ఆ ప్రాంతాలలో ఉచితంగా ఆహార ధాన్యాలను పంచిపెట్టాలని, ప్రభుత్వమువారు దీనిని అరికట్టడానికి తగినంతి వైద్యదళము ఒకసంచార వైద్యాలయమును తాలూకాకు నియమించాలని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మరియొక ప్రత్యేక డాక్టరును నియమించి ప్రత్యేక షెడ్డులను వేయాలని కోరుతున్నాను.

పట్టణములో, సినిమాథియేటర్లు, హోటళ్లలు పంతలు, కాఫీహోటళ్ళు అన్నితాత్కాలికముగా ఆపుదలచేసి వ్యాధి నిరోధక చర్యలను మరింత శీఘ్రముగా అదుపులోకి తేవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

కడపజిల్లాలో కలరా

ఇంతవరకు 358 మందిమరణం

కడప, జూలై 12. శుక్రవారం, అనగా జూలై 6 వ తేదీతో అంతమైన 7 రోజుల్లోను కడపజిల్లాలో 218 మందికి కలరావ్యాధి సోకింది. వారిలో 96 మంది మరణించారు. ఇంతవరకూ మొత్తం వ్యాధిసోకినవారు 828 మంది, వీరిలో చనిపోయినవారు 358 మంది. ఇంతవరకు 162427 మందికి కలరాఇంజక్షన్లు చేయబడినవి. 18 మంది హెల్త్ ఇన్‌స్పెక్టర్లను, వ్యాధి నిరోధానికి ప్రత్యేకంగా నియమించారు.

పి. డి. ఎఫ్. కార్యదర్శి పరంజపి అరెస్టు

బందిపోట్లకు ఆయుధాలు సరఫరా చేస్తున్న ఆరోపణ

సికింద్రాబాదు జూలై 12: పీపుల్స్ డెమొక్రాటిక్ ఫ్రంట్ కార్యదర్శి ఎన్ పరంజపిని గతరాత్రి హైదరాబాదులో అరెస్టు చేశారు. ఒక బందిపోటు ముఠాకు ఆయుధాలూ, మందుగుండు సరఫరా చేయడంలో ఇతనికి సంబంధం వున్నట్లు ఆరోపణ జరిగింది. ఇతనిని మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచగా పోలీసు కస్టడీకి రిమాండ్ చేశారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా, లిమిటెడ్.

(స్థాపితము, 1908)

అనుమతిపొందిన మూలధనం	....	రు 2 40 00,000
జారీచేసి దంతా చేసిన మూలధనం	....	రు. 2,00,00,000
చెల్లించబడిన మూలధనం	....	రు. 1,00,00,000
రిజర్వు నిధులు	....	రు 1,28,00,000

హెడ్ ఆఫీసు: బరోడా

ముద్రాసు ఆఫీసు. 8, ఎల్లిబాలుచెట్టి వీధి, ముద్రాసు 1.

1 నుండి 12 నెలలవరకు చిన్నవాయిదా డిపాజిట్లు అంగీకరించబడును.

వరభాన్సుమీద వడ్డీరేట్లు తెలుసుకొనవచ్చును

సేవింగ్సు బ్యాంక్ అకౌంట్లు: వారమున కొకసారి విత్‌డ్రాయత్సు - అయితే విత్‌డ్రాచేయు మొత్తమునకు పరిమితిలేదు.

ముఖ్యమైన విదేశకేంద